



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

మంగళవారం 30 సెప్టెంబర్ 2025 పేజీలు 12


## ఎన్నికల కమిషన్ ఆదేశాలను పాటించాలి



కందుకూరు, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 29): ఎన్నికల కమిషన్ ఆదేశాలను ప్రతి ఒక్కరు తూచా తప్పకుండా పాటించాలని  కందుకూరు ఎంపీడీవో బి. సరిత శిక్షణ అధికారులకు వివరించారు. కందుకూరు ఎంపీడీవో సోమవారం కార్యాలయంలో ఎంపీటీసీ, జడ్పీ టీసీ, గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణపై మాస్టర్ శిక్షణ అధికారి శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల సిబ్బందికి  శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఎన్నికల షెడ్యూలు త్వరలోనే విడుదల కానుందని తెలుస్తోందని, అందుకే అధికారులందరూ అందుబాటులో ఉండి ఎన్నికల అధికారులు చెప్పిన విధంగా ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నరసింహులు, రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ అధికారులు పాల్గొన్నారు.



# ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

- రాష్ట్రంలో రెండు దఫాలుగా ఎంపిటిసి, జడ్పిటిసి, 3 దఫాలుగా సర్పంచ్ ఎన్నికలు
- రాష్ట్ర ఎన్నికల అధికారి రాణి కుముదిని

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 29): రాష్ట్రంలో రెండు దఫాలుగా ఎంపిటిసి, జడ్పిటిసి, 3 దఫాలుగా సర్పంచ్ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర ఎన్నికల అధికారి రాణి కుముదిని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల నియమావళి అమలుపై అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, జిల్లా కలెక్టర్లు తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ వీసీ హాలు నుంచి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, రెవిన్యూ అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ ,ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి , అదనపు కలెక్టర్ సుదీర్, డి ఆర్ ఓ మంగీ లాల్ లతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట ఎన్నికల






అధికారి మాట్లాడుతూ ఎన్నికల నియమావళి అనుసరిస్తూ రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు, వాల్ రైటింగ్ లను తొలగించాలని తెలిపారు. గ్రామ స్థాయిలో ఎన్నికల నిర్వహించడానికి అన్ని సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఎన్నికలు నిర్వహణపై పిఓలు, ఏపిఓ లకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టి,వివిస్టీ, ఎంసిసి టీములను ఏర్పాటు చేయాలని తెలిపారు.

మిగతా 3లో

దసరా వచ్చిందయ్యా ..

# ఆర్టీసీ దశ మారిందయ్యా ...!

- పండగ పేరున ఆర్టీసీ స్పెషల్ వసూళ్ళు
- రద్దీ దృష్ట్యా యాభైశాతం అదనపు వడ్డన
- షాద్‌నగర్ ఆర్టీసీ డిపో తీరుపై ప్రయాణికుల అవాక్కు




షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 29): దసరా వచ్చిందయ్యా .. సరదా తెచ్చిందయ్యా ..దశమి వచ్చిందయ్యా ... దశనే మార్చిందయ్యా అన్న సినిమా పాటను గుర్తుచేసుకుంటున్నారు. ఎలాగంటే దసరా వచ్చిందయ్యా .. ఆర్టిసి దశనే మార్చిందయ్యా అంటూ పాటలు పాడుకుంటున్నారు. దసరాపండుగ నేపధ్యంలో సొంత గ్రామాలకు వెల్లే ప్రయాణికుల నుండి ప్రత్యేక బస్సుల పేరుతో టిజిఎస్ఆర్టీసి రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ ఆర్టిసి బస్‌డిపో స్పెషల్ దోపిడీకి తెరలేపిందని ప్రయాణికులు వాపోతున్నారు. షాద్‌నగర్ డిపో పరిధిలో మొత్తం 80కి పైగా బస్సులుండగా రోజు ఆయా రూట్లద్వారా డిపోకు రూ.7 లక్షల ఆదాయం సమకూరుతుంది. కాగా ఇలా పండుగ సమయాల్లో స్పెషల్ బస్సులు నడుపుతూ ప్రత్యేక వడ్డన  ద్వారా రూ. 9లక్షల వరకు రోజుకు ఆదాయం ఆర్జిస్టున్నట్లు తెలుస్తుంది. ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అదనపు బస్సులు నడుపుతున్నామని చెపుతున్న ఆర్టిసి అధిక ధరలకు టికెట్‌లు విక్రయిస్తూ సామాన్యుడి నడ్డి విరుస్తున్నారనే విమర్శలున్నాయి. ఈ పండగ వేళ దూరంతో సంబందం లేకుండా ఏకంగా 50 శాతం టికెట్ ధర పెంచినట్లు తెలుస్తుంది. షాద్‌నగర్ నుండి ఆరాంఘర్‌వరకు వెల్లినా.. లేదా ఎంజిబిఎస్‌కు వెల్లినా రూ.110 వసూలు చేస్తున్నారని ప్రయాణికులు వాపోతున్నారు. సాదారణ రోజుల్లో ఈ టికెట్ ధర కేవలం రూ.80 మాత్రమే. పండుగకు సొంతూళ్లకు చేరుకోవాలనుకునే వారిని అదును చూసి ఆర్టిసి దోపిడీ చేస్తుందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా గత శుక్రవారం నుండే ఆర్టిసి







బస్సుల్లో , బస్టాండుల్లో ప్రయాణికుల రద్దీ పెరిగింది. దీంతో వారికి సరిపడా బస్సులు లేక గంటల తరబడి బస్టాండుల్లో ప్రయాణికులు వేచి ఉంటున్నారు. ఇంతేకాదు మహిళల కోసం ఏర్పాటు చేసిన ఉచిత బస్సులు మాత్రం కంటికి కనిపించడం లేదనే విమర్శలున్నాయి. ఈ నేపథ్యంలో స్పెషల్ బస్సుల్లో ప్రయాణిస్తున్న భార్యా, భర్తలకు టి కెట్‌ధర చూస్తే భార్యకు ఉచితమే గాని భర్త టికెట్ ధర డబల్ వసూలు చేయడంతో మహిళలకు ఉచిత ప్రయాణం అందించిన వారు ఎలా అవుతారని మహిళలు ప్రశ్నిస్తున్నారు. ఇలా అరకొరగా ఏర్పాటు చేసిన బస్సుల్లో పండగ వేళ ఎప్పటిలాగా మహిళలు సీట్ల కోసం గొడవలు పడుతున్న సంఘటనలు వెలుగుచూస్తున్నాయి. సామాన్యుడికి అందుబాటులో ఉండాల్సిన ఆర్టిసి ఇలా లాభార్జానే ధ్యేయంగా అదనపుప వసూళ్లకు పాల్పడటంపై సర్వత్రా విమర్శలు వెల్లడవుతున్నాయి.

కలెక్టరేట్‌లో అంబరాన్నంటిన

# బతుకమ్మ సంబరాలు

- ప్రకృతిని ఆరాధించే పండుగే బతుకమ్మ : అదనపు కలెక్టర్ రాధిక గుప్తా
- ఆటపాటలతో మహిళా ఉద్యోగినుల సందడి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (సెప్టెంబర్, 29): తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి ఆటాపాటలతో గౌరమ్మను కొలుస్తూ ప్రకృతిని ఆరాధించే పండుగే బతుకమ్మ అని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా అన్నారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా యంత్రాంగం తరపున ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, ఎడి సర్వే అండ్ ల్యాండ్ శాఖ, జిల్లా ట్రెజరీ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించారు. తీరొక్క పూలతో అందంగా పేర్చిన బతుకమ్మల చుట్టూ మహిళా ఉద్యోగులు ఆటపాటలతో సందడి చేశారు. కలెక్టరేట్ ప్రాంగణం అంబరాన్ని అంటినట్టుగా పూల రాశులతో, ఉత్సాహ నాదాలతో కిక్కిరిసింది. ఈ సందర్భంగా జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి శారద, ఎడి సర్వే అండ్ ల్యాండ్ అధికారి శ్రీనివాసులు, జిల్లా ఇంచార్జి ట్రెజరీ అధికారి హైదర్ అలీ, మహిళా ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే పోషణ మాసం భాగంగా పౌష్టికాహారం, ప్రీ-స్కూల్ ఎడ్యుకేషన్‌కు సంబంధించి టీచర్లు తయారు చేసిన మెటీరియల్‌పై ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను అదనపు కలెక్టర్ పరిశీలించారు.



## మోకిలాలో కార్పొరేట్ స్థాయి విద్యాసంస్థలు ఏర్పాటు చేయడం సంతోషకరం : ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి








శంకర్పల్లి మేజర్ న్యూస్ (అక్టోబర్ 29) ప్రైవేటు విద్యాసంస్థల్లో విద్యార్థులకు చదువుతోపాటు క్రమశిక్షణ కూడా నేర్పించాలని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం రోజున ఆయన శంకర్పల్లి మండలం మోకిలాలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్నిస్ నెస్ట్ ప్రీ స్కూలు ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోకిలా లో కార్పొరేట్ స్థాయి విద్యాసంస్థలు రావడం సంతోషకరమని అన్నారు. గతంలో కార్పొరేట్ విద్య కొరకు తల్లిదండ్రులు తమ పిల్లలను నగరాల్లో చేర్పించేవారని, ఇప్పుడు గ్రామీణ ప్రాంతాల్లో కూడా కార్పొరేట్ విద్యా సంస్థలు ఏర్పాటు చేయడం వలన కొంత మేలు జరుగుతుందని అన్నారు. విద్యార్థులకు మంచి నాణ్యమైన విద్యతోపాటు క్రమశిక్షణ, స్పోర్ట్స్ లాంటివి నేర్పించాలని అన్నారు. రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న మోకిల ప్రాంతంలో కార్పొరేట్ స్థాయి విద్యాసంస్థలు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతంలో కార్పొరేట్ స్థాయి విద్యను అందుబాటులోకి తేవడం పట్ల పాఠశాల డైరెక్టర్ స్వప్న తరుణ్ రెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం, ఎంఈఓ అక్బర్, మాజీ వీఆర్వోల సంఘం మండల అధ్యక్షుడు నరసింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ గోవిందమ్మ గోపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ కాశెట్టి చంద్రమోహన్, మాజీ శంకర్పల్లి మున్సిపల్ చైర్పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, మాజీ కౌన్సిలర్ చంద్రమౌళి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు నాయక్, మాజీ ఎంపీపీ బిర్ల నరసింహులు, పిఎన్ఆర్ అధినేత అయ్యప్ప రెడ్డి, నాయకులు పరమేశ్వర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, బిర్లా సురేష్, బయన్న, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమ్మ అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలి

▶▶ మాడ్గులలో దుర్గామాత ఉత్సవమండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన టిపిసిసి కార్యదర్శి, అభ్యుధయభారత్ ఫౌండేషన్ వైస్ చైర్మన్, కాంగ్రెస్ సీనియర్ నేతలు ▶▶ కాంగ్రెస్ సీనియర్‌నేత సూధిని శరత్‌రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాదవితరణ



మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 29): ఆపదలను తొలగించే ఆదిపరాశక్తి దుర్గమ్మ అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలని మాడ్గుల మాజీ ఎంపిపి, టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డి అన్నారు. ప్రతియేటా మాడ్గులలో దేవీశరన్నవరాత్రోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్న ఉత్సవకమిటి సభ్యులంతా అభినంధణీయులని ఆయన పేర్కొన్నారు. మాడ్గుల మండల పరిషత్ కార్యాలయం సమీపంలో ఏర్పాటుచేసిన దుర్గామాత ఉత్సవమండపాన్ని 7వ రోజు ఆదివారం రాత్రి టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డి, అభ్యుధయభారత్ ఫౌండేషన్ వైస్ చైర్మన్ సూధిని మనోహర్‌రెడ్డి, మాడ్గుల మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్యగౌడ్, మాజీ ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె) రాములు, ఏఎమ్‌సి డైరెక్టర్ పల్లె జంగయ్యగౌడ్, కాంగ్రెస్ సీనియర్ నేతలు సూధిని కొండల్‌రెడ్డి, సూధిని శరత్‌రెడ్డి, మసున విష్ణు తదితరులు సందర్శించారు. ఈసందర్భంగా ఉత్సవకమిటి సభ్యులు, భక్తులు, స్థానిక నాయకులతో కలిసి వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ సీనియర్ నేత సూధిని శరత్‌రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవకమిటి సభ్యులు, భక్తులు కృష్ణ, దేరంగుల రాములు, భాస్కర్, భరత్‌రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, కుమార్, భక్తులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సంస్కృతి కళలో కోలాటం ప్రత్యేకం

**తాడిపర్తి కోలాట బృందానికి ఘనంగా సన్మానం**

యాచారం,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 29): ప్రాచీన గ్రామీణ కళల్లో కోలాటం ప్రత్యేకమైన అట అని, భక్తి, సామాజిక కార్యక్రమాల ల్లో కోలాటం ద్వారా ప్రజలను చైతన్యం చేయడంతో పాటు, ఎంతో వినోదంతో కూడిన శరీరక దృఢత్వాన్ని పొందడం కోలాటం ఆట ప్రత్యేకత అని సాహితీ పట్టాభిషేక మహోత్సవంలోని వక్తలు అన్నారు. కళావేదిక బిర్లా ఆడిటోరియం హైదరాబాదులో నిర్వహించిన సాహితీ పట్టాభిషేక మహోత్సవంలో తాడిపర్తి గ్రామానికి చెందిన మద్దెల శశికళ కోలాట బృందం చేసిన కోలాట ప్రదర్శన, జానపద గీతాలు పలువురుని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కోలాటం కళాబృందాన్ని కళా వేదిక జాతీయ అధ్యక్షులు కత్తిమండ ప్రతాప్ , కళావేదిక జాతీయ మహిళా అధ్యక్షురాలు గడ్డం హిస్టరీ భూషణం, కళావేదిక జాతీయ యువజన విభాగం అధ్యక్షులు గరిమెళ్ళ రాజేంద్రప్రసాద్ పలువురు కళా వేదిక కార్యవర్గం సభ్యులందరూ కోలాట కళాబృందాన్ని ఘనంగా సత్కరించారు. శాలువా మెమెంటో గజమాలతో ఘన సన్మానం చేశారు. ఈ సం



దర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ...సాంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవడంలో కోలాటం ఒక తలమాణికంగా నిలుస్తుందని, సమాజాన్ని చైతన్య పరచడంలోని గ్రామీణ కళారూపాల్లో కోలాటానికి ప్రత్యేక స్థానం దక్కుతుంది అన్నారు. కోలాటం బృందం సభ్యులను ప్రశంసించారు. కళలను ప్రోత్సహించడం ప్రాచీన సంస్కృతి, సాంప్రదాయాలు కాపాడుకోవడంలో భాగమన్నారు. ఈ కార్యక్రమంలో మద్దెల సత్య నారాయణ,కర్ల శ్రీనివాస్,సాహితీ వేత్తలు,కవులు,రచయితలు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి పూజలో పాల్గొన్న బిజెపి నాయకులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 29):జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో యంగ్ ఇండియన్స్ యూత్ అసోసియేషన్ వారు ప్రతిష్టించిన అమ్మవారిని మాజీ ఎంపిటిసి కపిల్ గౌడ్, మాజీ కౌన్సిలర్ శ్రీధర్ గౌడ్ దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా యంగ్ ఇండియన్స్ కమిటీ సభ్యులు వారిని ఘనంగా సత్కరించి, అమ్మవారి జ్ఞాపికను అందజేశారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**తీరొక్కపూలతో బతుకమ్మలు పేర్చిన మహిళలు**





కందుకూరు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్29): ప్రకృతినే పూజించే పండుగ ఆడబిడ్డలంతా ఆనందోత్సవాలతో జరుపుకునే పండుగ. బతుకమ్మ తీరొక్క పూలతో ఎంతో సంబురంగా సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం మండలంలోని పలు గ్రామాలలో మహిళలు బతుకమ్మ, గౌరమ్మలతో వచ్చి దేవాలయం వద్దకు చేరుకుని ఆట,పాటలతో అలరించి అనంతరం చెరువులలో నిమజ్జనం చేశారు.

కందుకూరు గ్రామంలో మహిళలు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు.లేమూరులో మహిళామణులు తీరొక్క పువ్వులతో బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో సంబురాలు నిర్వహించారు. కొత్తూరులో బతుకమ్మ వేడుకలను పురస్కరించుకుని గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఉత్తమ బతుకమ్మలకు బహుమతులు అందజేశారు.

## సరస్వతీదేవి అలంకారంతో దర్శనమిచ్చిన దుర్గామాత



మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 29): మాడ్గుల మండలం ఆర్కపల్లి గ్రామంలో దేవీశరన్నవరాత్రోత్సవాలు కన్నులపండువగా కొనసాగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా దుర్గామాత 8వ రోజు సరస్వతీదేవి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. ఈసందర్భంగా అమ్మవారికి బిజెపి నాగర్‌కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షులు దండు శ్రీనివాస్‌గౌడ్, బిజెపి నాయకులు ఉత్సవకమిటి సభ్యులతో కలిసి దుర్గామాతను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దండు శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ దుర్గామాత అనుగ్రహంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దీక్షాధారణ భక్తులు యాచారపు కాటంరాజు గౌడ్, మురుపోజు లక్ష్మణాచారి, యాచారపు బిక్కుగౌడ్, మురుపోజు ఐశ్వర్ చారి, యాచారపు సందీప్‌గౌడ్, మొకురాల మయాచారి, దండు కార్తీక్ గౌడ్, యాచారపు సిద్దు గౌడ్, యాచారపు మణికంఠ గౌడ్, మొకురాల శివచారి, నాయకులు ఆదిమల్ల గిరి, లక్ష్మణచారీ, రామదాసు, దండు వెంకటేష్, ఐశ్వరాచారీ, మాయాచారీ, సందీప్, దార అశోక్, దండు వంశీ, శ్రీనివాసచారీ, దండు కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

**మొదటిపేజీ తరువాయి...** ఎంపిటిసి, జడ్పిటిసి, వార్డు సభ్యులు, సర్పంచి ఎన్నికలు నిర్వహణకు సిబ్బందికి బాధ్యతలు అప్పగించాలన్నారు.బ్యాలెట్ బాక్స్ లను సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేయాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో మరమ్మత్తు చేయించాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతాల్లో అదనపు పోలీస్ బలగాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో పారదర్శకత, నిష్పక్షపాత ధోరణి ఉండాలని కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. మద్యం, డబ్బు లేదా బహుమతుల తదితర కార్యక్రమాలు ద్వారా ఓటర్లను ప్రలోభ పెట్టే ప్రయత్నాలను అరికట్టేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్లు ఎన్నికల షెడ్యూల్ ప్రకారం ఏర్పాట్లను వేగవంతం చేయడంతో పాటు, అవసరమైన సిబ్బంది, భద్రతా బలగాల సమన్వయం మరియు ఐటీ ఆధారిత పర్యవేక్షణ చర్యలను మరింత బలోపేతం చేయాలని సూచించారు.అంతర్ రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న జిల్లాలలో బోర్డర్ చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి తనికీలు చేపట్టాలని తెలిపారు. ఓటర్లను ప్రలోభ పెట్టే అంశాలపై నిఘా పెంచాలని పర్యవేక్షణకు, ఫ్లైయింగ్ స్కాడ్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిగురించి ఎంపిడిఓలకు, తహసీల్దార్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. నామినేషన్లు, కౌంటింగ్ ప్రక్రియపై సిబ్బందికి అవగాహన కల్పించాలన్నారు.పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ జిల్లాలో జడ్పీటీసీ, ఎంపీటీసీలకు రెండు విడతల్లో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలోని గ్రామ పంచాయతీలకు గాను మొదటి రెండవ, మూడవవిడతలలో గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర ఎన్నికల అధికారికి వివరించారు. వీడియో కాన్ఫరెన్సు అనంతరము జిల్లా కలెక్టర్ ఎంపి డి ఓలకు వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో జిల్లాలో తక్షణమే స్థానిక సంస్థల మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎన్నికల ప్రవర్తన నియమావళి) అమలులోకి వచ్చినట్లు జిల్లా ఎన్నికల అథారిటీ, కలెక్టర్ సూచించారు. కోడ్ అమల్లో వచ్చిందని వెంటనే రాజకీయ ప్రచారాలు, పోస్టర్లు, ఫ్లెక్సీలు, గోడ రాతలు తొలగించాలని ఆదేశించారు. ఈ రోజు నుండి ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యే వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో ఉంటుందని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశం లో జిల్లా పంచాయతి అధికారి జయసుధ, జిల్లా అధికారులు, ఎంపిడిఓలు, ఎంపిఓలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే టీఆర్ఆర్ నివాసంలో వైభవంగా బతుకమ్మ సంబురాలు...

**బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే టీఆర్ఆర్ దంపతులు....**



**బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే టీఆర్ఆర్ దంపతులు.**

పరిగి. మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 29). పరిగి పట్టణంలోని పరిగి ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్‌రెడ్డి నివాసంలో బతుకమ్మ సంబురాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఎమ్మెల్యే డాక్టర్ టి.రాం మోహన్ రెడ్డి సతీమణి టి. ఉమారామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. వివిధ రకాల పూలతో బతుకమ్మల పేర్చి మహిళలు ఆట,పాటలతో నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి దంపతులు గౌరమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ... బతుకమ్మ సంబరాలు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకాని,బతుకమ్మ పండుగ మహిళలకు ప్రత్యేకమైనదని,ఈ పండుగలో తెలంగాణ సాంప్రదాయం, ఆచారాలు, ఆత్మీయత ప్రతిబింబిస్తాయని తెలిపారు.



**బతుకమ్మకు పూజలు చేస్తున్న ఎమ్మెల్యే టీఆర్ఆర్.**

## దుర్గామాతకి బంగారు ముక్కుపుడక విరాళం అందించిన పెంజర్ల రాఘవేంద్ర చారి



**బంగారు ముక్కుపుడక విరాళం అందిస్తున్న రాఘవేంద్ర చారి**

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 29)**
కుల్కచర్ల మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయం దగ్గర దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహానికి కుల్కచర్ల గ్రామానికి చెందిన రాఘవేంద్ర జ్యువెలరీ నిర్వాహకుడు పెంజర్ల రాఘవేంద్ర చారి దుర్గామాతకి బంగారు ముక్కుపుడక విరాళం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా మానసిక ప్రశాంతత చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు రాంరెడ్డి, చంద్రకాంత్ రావు, బాబి, రాములు, రాఘవేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాంరెడ్డి



**పరిగి. మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 29):** పరిగి మార్కెట్ యార్డులో భవాని మాత గుడి దగ్గర నవరాత్రుల్లో భాగంగా గంజి గ్రైన్ మర్చంట్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరిగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భూమన్నగారి పరశురాం రెడ్డి పాల్గొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాలలో అన్నదానం మిన్న అన్నారు. అన్నదానం చేసిన వారిని ఈ సందర్భంగా అభినదించారు. అమ్మవారి ఆశీస్సులు వారికి ఎల్లవెల్లా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## బతుకమ్మ వేడుకల్లో మహిళా ఉద్యోగినులకు క్రీడా పోటీలు విజేతలకు బహుమతులు అందజేత



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (సెప్టెంబర్,29):**
తెలంగాణ ప్రభుత్వం మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్ కార్యాలయం పరిధిలోని మహిళా ఉద్యోగినుల కోసం సోమవారం క్రీడా పోటీలు నిర్వహించారు.

చెస్, క్యారమ్స్, మ్యూజికల్ చైర్, లెమన్ అండ్ స్పూన్, రన్నింగ్, టగ్ ఆఫ్ వార్ వంటి ఆసక్తికరమైన పోటీలు ఉత్సాహంగా జరిగాయి. ఉద్యోగినులు విస్తృతంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టి.జి.ఓ. అధ్యక్షుడు, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్, డీఎం హెచ్, లేబర్ అధికారులు, లీడ్ బ్యాంక్ మేనేజర్లు హాజరై పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. జిల్లా యువజన మరియు క్రీడల అధికారి వై. దామోధర్ రెడ్డి ఈ వేడుకలను సమన్వయం చేశారు.



## మండల కేంద్రంలో బతుకమ్మ సంబరాలలో జోష్..! మాజీ జడ్పీటీసీ సిద్రాల సంధ్యారాణి



**యాలాల మేజర్ న్యూస్: (సెప్టెంబర్ 29)** మండల కేంద్రంలో సోమవారం సాయంత్రం సద్దుల బతుకమ్మ సంబురాలను మార్కండేయ దేవాలయంలో యాలాల మాజీ సర్పంచ్ సిద్రాల సులోచన శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకొన్నారు. గునుగు,టేకు పువ్వు,తంగేడు,బంతి రకరకాల పూలను సేకరించి మహిళలు, పిల్లలు,బతుకమ్మలను అందంగా పేర్చి,పూజలు చేశారు. ముందుగా హనుమాన్ మందిరంకు వెళ్లి పూజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆనంతరం గ్రామంలో ఆయా విధుల గుండా బతుకమ్మ పాటలతో ఊరేగింపు నిర్వహించారు. బతుకమ్మ ఆటపాటలతో గౌరమ్మను కొలిచారు.అంతా ఒక్కచోట చేరి బతుకమ్మ సంబురాలు చేసుకున్నారు.కోలాటాలతో బతుకమ్మ పాటలతో మార్మోగింది. ఆనంతరం సమీపంలోని చెరువులో బతుకమ్మలను భక్తి శ్రద్ధలతో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సంధ్యారాణి, రాపోల్ రాములు,శ్యామ్ ప్రసాద్, వెంకట్,అనీల్,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT SHADNAGAR**
**O.S. NO. 184 OF 2025**

**Between:**
Smt Jamalpur @ Katike Sadguna and another ... *Plaintiffs*
*AND*
1. The Tahsildar Kondurg Mandal
2. All Concern ...*Defendants*

**NOTICE**

The General Public hereby intimated that the above named Smt. Jamalpur @ Katike Sadguna W/o Late J @ K Jahangeer Jee, R/o H.No.2-06, Vishwanathpur Village, Kondurg Mandal, Rangareddy District and another filed a suit on the file of Hon'ble Prl. Junior Civil Judge, Shadnagar, praying the Hon'ble court to declare them as legal heirs of deceased Late J Manohar S/o Late J Jahangeer Jee, R/o Vishwanathpur Village, Kondurg Mandal, R.R District.

In consideration of said suit the Hon'ble court pleased to its orders directing under signed to publish the notice in daily newspaper-calling objections if anybody having, in declaring Smt Smt Jamalpur @ Katike Sadguna and another as legal heirs of Sri Late J Manohar and if any person or persons may have any objections, such person(s) should appear before the Hon'ble court on the next day of hearing on 07-10-2025 at 10:30 am, failing which the Hon'ble court will proceed with the case basing on the record of the case. Hence this notice.

//As per order of the Hon'ble Court//

Sd/- **T.SRINIVASULU**, ADVOCATE
Near Majid, #13-119/7, Christian Colony. Shadnagar 509 216. T.S.
Cell: 9948303040

# కేపి సేవలు సమాజానికి ఎంతో అవసరం

## జర్నలిస్టుల శ్రేయస్సు కోసం కృషిచేయాలి : షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 29): సమాజానికి జర్నలిస్టు కేపి సేవలు ఎంతో అవసరమని, నవ సమాజ నిర్మాణంలో జర్నలిస్టుల పాత్ర క్రియాశీలకమని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సీనియర్ జర్నలిస్టు ఖాజాపాషా కేపిని కోరారు. టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్‌కు జర్నలిస్టు కేపి ఎన్నికైన నేపథ్యంలో సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నాయకులతో కలిసి జర్నలిస్టు కేపిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జర్నలిస్టుగా కేపి ఎన్నో సంవత్సరాలుగా సమాజానికి సేవలు అందిస్తున్నారని, ప్రజా సమస్యల వెలికితీత,పరిష్కార మార్గాలతో పాటుగా స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేయడం గొప్ప విషయమన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలు అదిరోహించి జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషిచేయాలని కోరారు. జర్నలిస్టులకు పూర్తి అండగా నిలవాలని కోరారు. తాను కూడా జర్నలిస్టులకు మద్దతుగా నిలుస్తాన న్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గిరిజన ఆదివాసీ రాష్ట్ర కోఆర్డినేటర్ రఘు,మాజీ ఎంపిపి శివశంకర్ గౌడ్, నందిగామ మండల పార్టీ అధ్యక్షులు జంగా నర్సింహా యాదవ్, వెలిజర్ల సీనియర్ నాయకులు వాద్యాల నర్సింహా రెడ్డి, సీనియర్ నాయకులు అగ్గనూరి బస్వం, జమ్మద్ ఖాన్, దళిత సంఘం నాయకులు జాంగారి రవి తదితరులు పాల్గొన్నారు.

# ఈగలతో రోగాల బారిన పడుతున్నాం

- కోళ్ల ఫారంతోనే గ్రామంలో ఈగల విజృంభణ
- చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శికి గ్రామస్తుల వినతి



కందుకూరు,మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 29):ఈగలతో రోగాల భారిన పడుతున్నామని కోళ్ల ఫారం నుండి వెలువడే దుర్వాసనతో భరించలేక పోతున్నామని సోమవారం పంచాయతీ కార్యదర్శి శ్రీహరి గౌడ్‌కు గ్రామస్తులు వినతిపత్రం అందించారు.మండల పరిధిలోని కొత్తగూడ గ్రామ సమీపంలో మద్దుల లక్ష్మారెడ్డి కోళ్ల ఫారం నుండి గత కొన్ని రోజులుగా దుర్వాసనతో పాటు ఈగలు ఇండ్లలోకి వచ్చి ఆహార పదార్థాలపై వాలి రోగాల భారిన పడుతున్నామని ఆవేదన చెందారు. కోళ్ల ఫారంపై చర్యలు తీసుకోవాలని పంచాయితీ కార్యదర్శిని కోరారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాదయ్య, బొక్క సంజీవరెడ్డి, శేఖర్ గౌడ్, ప్రకాష్‌రెడ్డి, బొక్క హనమంత్‌రెడ్డి,అనే గౌని యాదగిరి గౌడ్,హన్‌మంత్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి,ఎండి అష్రఫ్, తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలన్నీ ఒకే విధంగా జరగాలి

- స్థానిక సంస్థల ఎన్నికలకు ఇద్దరు పిల్లల నిబంధన తొలగించాలి
- బీజేపీ యువనేత డా.మల్గారి వైభవ్‌రెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 29): స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన అమలు చేయడం సరైంది కాదని బీజేపీ యువనేత డా.మల్గారి వైభవ్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.... స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరికంటే ఎక్కువ పిల్లలుంటే అనర్హుల నిబంధన సరైంది కాదని, కేవలం స్థానిక సంస్థల ఎన్నికలైన సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, పీఏసీఎస్ చైర్మెన్ ఎన్నికలకు మాత్రమే పరిమితం చేయడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లోని హిందు సమాజానికి తీవ్ర అన్యాయం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. 1995 నుంచి అమల్లోకి వచ్చిన ఈ నిబంధన వల్ల అనేక మంది అర్హులైన అభ్యర్థులు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కోల్పోతున్నారని, ఇది ప్రజాస్వామ్యస్ఫూర్తికి విరుద్ధమన్నారు. ఈ నిబంధనను బీఆర్ఎస్ ప్రభుత్వం మున్సిపాలిటీల నుంచి రద్దు చేసిందని ఈసందర్భంగా గుర్తు చేశారు. పట్నల్లో మున్సిపాలిటీలకు వర్తించకపోవడం అన్యాయమన్నారు. ఈ నిబంధనను కొనసాగించాలంటే స్థానిక సంస్థల ఎన్నికలకు మాత్రమే కాకుండా ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, పార్లమెంట్ ఎన్నికలకు కూడా వర్తించాలన్నారు. లేకపోతే అన్ని ఎన్నికలు ఒకే విధంగా ఉండాలన్నారు. గ్రామాల్లో అధిక జనాభా కలిగిన హిందూ సమాజం నష్టపోతుందన్నారు. ఇటీవల మంత్రి సీతక్క ఈ నిబంధనను రద్దు చేస్తామని ప్రకటించినవారని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ఈ నిబంధనను ఇప్పటికే రద్దు చేసిన విషయం అందరికి తెలిసిందేనన్నారు. తెలంగాణ ప్రభుత్వం పునరాలోచన చేసి నిబంధన రద్దు చేయాలని,అన్ని ఎన్నికలు ఒకే విధంగా వర్తింపజేయాలని, ప్రజాస్వామ్యంలో సమానత్వం కోసం ఇది తప్పనిసరి అని డిమాండ్ చేశారు.

# యువత క్రీడానైపుణ్యాలు పెంపొందించుకోవాలి




కందుకూరు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 29): యువత క్రీడానైపుణ్యాలు పెంపొందించుకోవాలని ముఖ్యఅతిథులు సూచించారు. మండల పరిధిలోని కొత్తూర్‌లో ప్రగతి యువజన సంఘం ఆధ్వర్యంలో స్వర్గీయ దయ్యాల రాజు జ్ఞాపకార్థకంగా వాలీబాల్ క్రీడలు సీజన్-3 ముగిసాయి. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, యువత క్రీడలపై మక్కువ పెంచుకోవాలని సూచించారు.క్రీడాకారులుగా రాణించడానికి యువతకు సహాయ సహ కారాలు అందిస్తామని తెలిపారు.క్రమశిక్షణతో మెలగాలని, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. క్రీడాకారులకు మీగడ శ్రీకాంత్ బహుమతులు అందించారు. కార్యక్రమంలో దయ్యాల శ్రీను,కాకర్ల భూపాల్, సాతూరి వినోద్ కుమార్, పెరుమల్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# రుణాలను సకాలంలో చెల్లించాలి : పిఏసిఎస్ చైర్మెన్ వెదిరే హన్మంత్ రెడ్డి






మంచాల, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 29) : ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘంలో ఎల్‌టీ రుణాలు తీసుకున్న సభ్యులు తిరిగి తొందరగా చెల్లించాలని పిఏసిఎస్ చైర్మెన్ వెదిరే హన్మంత్ రెడ్డి అన్నారు. పిఏసిఎస్ కార్యాలయ ఆవరణలో సోమవారం మహాజన సభను చైర్మెన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం పరిపాలన నివేదికను సంఘం కార్యనిర్వహణ అధికారి రమేష్ చదివి వినిపించారు. అనంతరం చైర్మెన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ.. సభ్యుల నుండి 32 కోట్లు వసూలు కావాల్సి ఉన్నాయన్నారు. తీసుకున్న రుణాలను చెల్లిస్తేనే కొత్త రుణాలను ఇవ్వడానికి అవకాశం ఉంటుందన్నారు. సహకార సంఘం అభివృద్ధే ధ్యేయంగా నిరంతరం పాలకవర్గ సభ్యులతో కలిసి కృషి చేస్తున్నామన్నారు. 15 నెలల కాలంలో సుమారు ఒక కోటి 50 లక్షల క్రాఫ్ లోన్స్ ఇవ్వడం జరిగిందన్నారు. త్వరలో ఆరుట్ల గ్రామంలో నిర్మించిన కూరగాయల మార్కెట్ పెద్దను కూడా ప్రారంభించనున్నట్లు తెలిపారు. దీని ద్వారా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయని చెప్పారు. అలాగే నోముల, మంచాల గ్రామాలలో పెట్రోల్ బంక్, పాలసేకరణ కేంద్రం కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం సహకార సంఘంలో అటెండర్‌గా పనిచేసి ఇటీవల మృతి చెందిన జహంగీర్ కుటుంబానికి సంఘం తరుపున రూ. 50 వేల చెక్కును డైరెక్టర్లతో కలిసి ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు జెనిగే వెంకటేష్, వింజమూరి రాంరెడ్డి, డి. సత్యనారాయణ, పి. రమేష్, మాజీ ఎంపీటీసీ ఎద్మ నరేందర్ రెడ్డి, మాదగోని జంగయ్య గౌడ్ , సిబ్బంది సంతోష్, రావుల లింగం, శ్రీకాంత్, బుగ్గరాములు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# లేమూరులో ఉచిత పశువైద్య శిబిరం

★రేబిస్ వ్యాధి నివారణపై అవగాహణ, పెంపుడు కుక్కలకు టీకాలు



కందుకూరు,మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 29): మండలంలోని లేమూరులో ప్రాథమిక పశువైద్య శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు.ఇట్టి శిబిరంలో 56 పశువులకు చికిత్స అందించడంతో పాటు పెంపుడు కుక్కలకు రేబిస్ టీకాలు వేసి చికిత్స అందించారు. ఈసందర్భంగా ప్రజలకు రేబిస్ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని, పశువుల సంరక్షణలో జాగ్రత్తలు పాటించాలని వైద్యులు సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ షాహిన్‌షేక్, డాక్టర్ ఎం.దీప్తి, డాక్టర్ సంధ్యారాణి, జంగయ్య, రమేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతి దేవిగా భక్తులకు దర్శనం - వైభవంగా దేవి శరన్నవరాత్రులు



మహేశ్వరం,మేజర్‌న్యూస్(సెప్టెంబరు 29): శ్రీ శివగంగ రాజా రాజేశ్వర స్వామి దేవస్థానము శ్రీ రాజారాజేశ్వరిదేవి శరన్నవ రాత్రోత్స వములో భాగంగా సోమవారం ఎనిమిదవ రోజున శ్రీ సరస్వతి దేవి అలం కరణలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు .ఉదయం 5:30 గంటలకి సుప్రభాత సేవ , పంచామృతభిషేకం . సహ స్రనామార్చన , శ్రీ మహాచండీ దేవి హోమం మంత్రం పుష్పం తీర్థ ప్రసాద వితరణ .హోమపూజ కార్యక్రమం లో ఆలయ చెర్మన్ అల్లే కుమార్ ,ప్రభులింగం,నాగమణి దంపతులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో ఆలయ ధర్మకర్తలు మోదీని రాకేష్ , వెంకటేష్ ,దినేష్ ,బాలయ్య , మల్లేష్ , కారొళ్ల చందు, యాదగిరి, అర్చకులు వీరేశం రాజు ఆలయ ఈఓ మురళి కృష్ణలు పాల్గొన్నారు

# ఓ వైపు సంక్షేమం... మరో వైపు ఉద్యోగాలు

- తెలంగాణను రోల్ మార్డర్‌గా దిద్దుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంతురెడ్డి
- ఇందిరమ్మ రాజ్యంతో మళ్లీ పేదలకు ఇండ్లు
- తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్‌రెడ్డి

**పెద్దేముల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 29)**:

ఓ వైపు సంక్షేమం... మరో వైపు ఉద్యోగాలతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంతురెడ్డి తెలంగాణను ప్రపంచానికే రోల్ మాడల్‌గ తీర్చుదిద్దుతున్నారని తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి అన్నారు. సోమవారం పెద్దేముల్ మండల మంబాపూర్ గ్రామంలో సునిత - బాల్‌రాజ్‌లు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొని కుటుంబ సభ్యులు, గ్రామస్థులు, నాయకులతో కలసి సహపంతి భోజనం చేశారు. తాండూరు నియోజక వర్గంలోని పెద్దేముల్ మండల మంబాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు కావడంతో సంతోషమన్నారు. పదేళ్ల తరువాత ఇందిరామ్మ రాజ్యం మళ్లీ వచ్చిందని తెలియచేశారు. అనంతరం విలేకరులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఎంతో ఇబ్బందుల్లో ఉన్నా ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలు అందచేయడం జరుగుతుందన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో పేదలకు ఒక్క సంక్షేమ పథకం అందచేయలేదన్నారు. తమ సోంతింటి కళను నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ఆనందం వ్యక్తం చేస్తు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి గారికి ఎల్లప్పుడు రుణ పడి ఉంటామని ఇందిరమ్మ లబ్ధిదారులు తెలియచేశారు. అంతేగాకుండా ఇందిరమ్మ రాజ్యంలో పెద్ద ఎత్తున ఉపాద్యాయ నియమకాలు జరిగాయన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో నిరుద్యోలులకు ఒక్క నోటీఫ్‌కేషన్ ఇవ్వలేదని ఎమ్మెల్యే గుర్తు చేశారు.నిరుద్యోగుల సమస్యలు తీర్చడానికి సక్సస్‌పుల్‌గా గ్రూప్- 1 పరీక్షలు నిర్వహించి 567 మందికి అపాయిమెంట్ అర్డర్స్ కూడ రేవంతురెడ్డి ఇవ్వడం జరిగిందన్నారు. ఇలాంటి ముఖ్యమంత్రి మళ్లీ మనకు దొరుకడని గుర్తు చేశారు.రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా ఓ వైపు సంక్షేమం ... మరో వైపు ఉద్యోగాలు భర్తి చేయడం జరుగుతుందన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం అభివృద్దిలో ముందుకు పోతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో కూడ అన్ని గ్రామాల్లో పెద్ద మొత్తం మెజార్టీతో కాంగ్రెస్ అభ్యార్థులు గెలువబోతున్నారని తెలియచేశారు. తాండూరులో మళ్లీ కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయ మన్నారు. ఈ కార్యక్రమంలో కోటపల్లి ఏఎంసీ చైర్మన్ ఆంజయ్య, వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాజీ పశుగణాభివృద్ధి చైర్మన్ నారాయణరెడ్డి, జిల్లా యువనాయకులు రుద్రారం మైపాల్‌రెడ్డి, మంబాపూర్ శ్రీనివాస్‌రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షుడు లోంక నర్సిములు, తాండూరు ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ జితేందర్‌రెడ్డి, మారేపల్లి మాజీ ఎంపీటీసీ సభ్యుడు గోపాల్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గోపాల్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎల్లారెడ్డి, తట్టెపల్లి పీఏసీఎస్ డైరక్టర్ ఉప్పరి మల్లెశం, పెద్దేముల్ పీఏసీఎస్ డైరక్టర్ రవి శంకర్, నాయకులు కందనెల్లి కిరణ్‌కుమార్, నషీర్, నర్సిములు, విజయకుమార్, కృష్ణ, రామ నాయక్, ఆశోక్‌రెడ్డి, వెంకటయ్యతో పాటు తదితరులు పాల్గోన్నారు.


పెద్దేముల్ మండల మంబాపూర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి


ఇందిరమ్మ గృహ ప్రవేశంలో పాల్గొన్న మనోహర్‌రెడ్డి


ఇందిరమ్మ ఇంట్లో సహపంతి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే

# సీసీఐ కర్మాగారంలో నిలిచిన ఉత్పత్తి...

- ప్యాకింగ్ ప్లాంట్ కార్మికులపై పోలీసులకు ఫిర్యాదు
- సిసిఐ, జిఎం శరత్ కుమార్ హెచ్‌ఆర్ అమిత్ రంజన్

**తాండూర్ రూరల్,మేజర్ న్యూస్(సెప్టెంబర్ 29)** :- తాండూరు మండల పరిధిలోని కరన్ కోట్ గ్రామంలో వెలిసిన సిసిఐ కర్మగారంలో గత మూడు నెలలుగా ప్యాకింగ్ ప్లాట్లులోని కార్మికులు చేస్తున్న ఇబ్బందులకు కర్మాగారంలో గత మూడు నెలల నుండి సిమెంట్ ఉత్పత్తిలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని సిసిఐ కంపెనీ జిఎం శివకుమార్, హెచ్‌ఆర్ అమీద్ మిశ్రా తెలిపారు. సోమవారం కరన్కోట్ పోలీస్ స్టేషన్లో రూరల్ సీఐ నగేష్ ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మాట్లా డుతూ, గత మూడు నెలల నుండి శశి కర్మాగా రంలో తొమ్మిది కోట్ల నష్టం వాటిల్లిందని, దీనితో కంపెనీ లో పని చేస్తున్న 800 మంది కార్మికులు రోడ్డున పడే అవకాశం ఉందని, కంపెనీ మోసే ఆలోచనలు ప్రభుత్వం ఉందని దీనితో గత 30 సంవత్సరాల నుండి కంపెనీలో పని చేస్తున్న కార్మికులు వివిధ శాఖలలో పనిచేస్తున్న వారి కుటుంబాలు రోడ్డున పడతాయని వాటిని గుర్తించి పోలీస్ శాఖ తరపున మా కంపెనీకి న్యాయం చేయాలని రూరల్ సీఐ నగేష్ కు ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. సీఐ నగేష్ మాట్లాడుతూ, సిసిఐ కంపెనీకి విధులు నిర్వహిస్తున్న ఏ ఉద్యోగి అయినా ఎవరికీ ఎలాంటి ఇబ్బందులకు కలగకుండా వారి యొక్క విధులు నిర్వహించుకోవాలని సూచించారు. అలాంటి వారిపై శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎవరైనా ఇబ్బందులు గురిచేసిన వారిపై ఫిర్యాదు చేశారు వారిపై విచారణ చేపట్టి వారిపై చర్య తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.






## ముమ్మరంగా వాహనాల తనిఖీ

**దోమ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 29)**:

దోమ మండలపరిధిలోని బాస్ పల్లి చౌరస్తా దగ్గర వాహనాలను దోమ ఎస్ఐ వసంత్ జాదవ్ ఆదేశాల మేరకు వాహనాలను పోలీస్ లు సోమవారం తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ నర్సింలు మాట్లాడుతూ వాహనదారులు సరైన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని అన్నారు. మైనర్లకు వాహనాలను తల్లిదండ్రులు ఇవ్వవద్దని, అలాగే సరైన పత్రాలు లేని వాహనాలను, నంబర్ ప్లేట్లు లేకుండా రోడ్డు పై నడిపిస్తే సీజ్ చేస్తామని తెలిపారు. అలాగే ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని, వాహనాలకు ఉన్న పెండింగ్‌లో ఉన్నచలాన్లు లేకుండా చూసుకోవాలని తెలియజేశారు.



## జోడిమెట్ల నాలా ఆక్రమణపై ఫిర్యాదు



**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 29) :**
పోచారం మున్సిపాలిటీ పరిధిలోని జోడిమెట్ల ప్రాంతంలో నాలా ఆక్రమణ సమస్య తీవ్రంగా మారింది. రోడ్లపైకి నీళ్ళు చేరుతూ ప్రజలకు ఇబ్బందులు సృష్టించడంతో మున్సిపా లిటీ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి సోమవారం హైడ్రా కార్యాలయంలో ఫిర్యాదు చేశారు.నాలా ఆక్రమణ కారణంగా రోడ్లపైకి నీళ్ళు చేరుతున్నా యని, గతంలో పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా ఎటువంటి చర్య తీసుకోబడలేదని ఆయన తెలిపారు. నాలా సమస్యకు తగిన పరిష్కారం తీసుకోవాలని ఆయన అధికారులపై ఒత్తిడి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అబ్బవతి నర్సింహా, ఆకిటి కృష్ణా రెడ్డి, గవ్వల రాములు, శ్రీనివాస్, రవి కుమార్, ఆకిటి భరత్ రెడ్డి, సామల నివాస్ రెడ్డి, కూర రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 43 ఫిర్యాదులు


ఫిర్యాదులను స్వీకరిస్తున్న జిల్లా అధికారులు.

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 29)**:
ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 43 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల దరఖాస్తులను సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సుదీర్ డి ఆర్ ఓ మంగీలాల్ వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్‌గాంధీపై బెదిరింపు వ్యాఖ్యలు సరైంది కాదు

### యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి యం.కృష్ణంరాజు



**కొడంగల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 29):** కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్‌గాంధీని లక్ష్యంగా చేసుకొని ఏబీవీపీ మాజీ నాయకుడు ప్రింటు మహాదేవ్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి యం.కృష్ణంరాజు అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఓ టెలివిజన్ చర్చా కార్యక్రమంలో రాహుల్‌గాంధీని లక్ష్యంగా చేసుకొని ఛాతీపై కాల్చి చంపాలని మహదేవ్ వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం ఎంత వరకు సమంజసం అన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు ప్రతిపక్ష నేత, అగ్ర రాజకీయ నాయకుల్లో ఒకరైన వ్యక్తికి ఎదురైన హత్యా బెదిరింపేనని ఆరోపించారు. బీజేపీ అధికార ప్రతినిధి ఇలాంటి విషపూరిత వ్యాఖ్యలు చేయడం చూస్తుంటే రాహుల్‌గాంధీ ప్రాణాలకు ముప్పు ఏర్పడటమే కాకుండా రాజ్యాంగం ప్రకారం ప్రతీ పౌరుడికి ఇవ్వాల్సిన ప్రాథమిక భద్రతా హామీలకు భంగం వాటిల్లుతుందన్నారు. రాహుల్‌గాంధీకి ఎదురైన బెదిరింపు కేవలం ఓ వ్యక్తిపై దాడి కాదని, ఇదీ ప్రజాస్వామ్య స్ఫూర్తిపై జరిగిన దాడి అన్నారు. వివాదాస్పద వ్యాఖ్యలు ఉద్దేశపూర్వకంగా చేసిన చర్య అని, దీనిపై హోంశాఖ చర్యలు తీసుకోవడంలో విఫలమైతే ఈ చర్యకు సహకరించినట్లేనని ఆరోపించారు.

# మైండ్ స్పేస్ వద్ద మెట్రో శిలాఫలకానికి పాలాభిషేకం చేయడానికి వెళ్లిన కార్తీక్ రెడ్డిని అరెస్టు చేసిన పోలీసులు

## ఫ్యూచర్ యే కనిపించని ఫీచర్ సిటీ పనిలో ఫ్యూచర్ ఉన్న సిటీని ఆగం చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి





గండిపేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 29) రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రజల ట్రాఫిక్ కష్టాలు తీర్చడానికి బిఆర్ఎస్ ప్రభుత్వం మెట్రో రైలు మార్గాన్ని గచ్చిబౌలి నుండి శంషాబాద్ ఎయిర్ పోర్ట్ వరకు పనులను ప్రారంభిస్తే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కేసీఆర్ పై కక్షతో మెట్రో పనులను నిలిపివేయడం దారుణమని రాష్ట్ర ముఖ్యమంత్రి పై మండిపడ్డ రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పటోళ్ల కార్తిక్ రెడ్డి. సోమవారం నాడు బిఆర్ఎస్ ప్రభుత్వం మెట్రో పనుల కొరకు శంకుస్థాపన చేసిన మైండ్ స్పేస్ వద్ద శిలాఫలకానికి పాలాభిషేకం చేయడానికి వెళ్లిన కార్తీక్ రెడ్డిని పోలీసులు అరెస్టు చేసి నార్సింగి పోలీస్ స్టేషన్ కి తరలించారు. దీంతో బిఆర్ఎస్ పార్టీ నాయకులు నార్సింగి పోలీస్ స్టేషన్ ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో విచిత్ర పాలన కొనసాగుతుందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్ర భవిష్యత్తు కొరకు ఎన్నో అభివృద్ధి పనులను ప్రారంభిస్తే కేవలం కెసిఆర్ పై అక్రోషంతో రాష్ట్రాని అధోగతి పాలు చేస్తున్నారని మండిపడ్డారు.ఐటీ సెక్టార్ లో పనిచేసే ఉద్యోగుల ట్రాఫిక్ కష్టాల శాశ్వత పరిష్కారానికి బిఆర్ఎస్ ప్రభుత్వం మెట్రో రైలు మార్గాన్ని గచ్చిబౌలి నుండి శంషాబాద్ ఎయిర్ పోర్టు వరకు మెట్రో పనులను ప్రారంభిస్తే, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే గచ్చిబౌలి లో ప్రారంభించిన మెట్రో పనులను నిలిపివేసి. ఫ్యూచర్ సిటీకి తరలించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గం అభివృద్ధి కొరకు పార్టీ మారిన ఎమ్మెల్యేలు అభివృద్ధి పనులను రాష్ట్ర ముఖ్యమంత్రి అడ్డుకుంటుంటే ప్రేక్షక పాత్ర వహించడం సిగ్గుచేటు అన్నారు. ఫ్యూచర్ ఏ కనిపించని ఫ్యూచర్ సిటీ కొరకు పాకులాడుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి. ఫ్యూచర్ ఉన్న సిటీని ఆగం చేస్తున్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తన నిర్ణయాన్ని మార్చుకొని గచ్చిబౌలి నుండి శంషాబాద్ ఎయిర్ పోర్ట్ వరకు వరకు మెట్రో రైల్ ను పునః ప్రారంభించాలని డిమాండ్ చేశారు. లేని ఎడల నిరసనలను చేపడతామని హెచ్చరించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రజల అభివృద్ధి కోసం ఎన్నిసార్లైనా అరెస్ట్ అవుతానని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రావులకోళ్ల నాగరాజ్, నార్సింగి మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, బి. విష్ణు, బక్కాని సాయికుమార్, మాజీ కార్పొరేటర్ రవీందర్ రెడ్డి, చంద్రశేఖర్, మహిళా నాయకులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు మైండ్ స్పేస్, నర్సింగ్ నుండి భారీగా తరలి వెళ్లిన నాయకులు వారిని అక్కడ అరెస్టు చేసి మాదాపూర్ పోలీస్ స్టేషన్ తరలించారు మిగతా వారందరినీ నార్సింగ్ పోలీస్ స్టేషన్ కి తరలించారు.....పాల్గొన్న నాయకులు సయ్యద్ నిజాముద్దీన్, ముక్తార్, వరదాచార్యులు, ముత్యాలు, మల్లేష్ ,చిరంజీవి, సయ్యద్, సత్తార్ ఖాన్, మహమూద్, విష్ణువర్ధన్, సయ్యద్ బాయ్, నరసింహ, మహేష్ , శ్రీకాంత్ రెడ్డి, సాయి, గణేష్ ముదిరాజ్, మైపాల్, సంతోష్, వీరేష్ ,కార్తీక్, ప్రవీణ్, శ్రీశైలం, శ్రీరాములు మైండ్ స్పేస్ దగ్గర కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షునికి సన్మానం





చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 29): తెలంగాణ బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన గణేష్ కుండెను సోమవారం బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి, యువనాయకులు డా.మల్గారి వైభవ్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. బీజేపీలో యువతకు ఎక్కువ ప్రాధాన్యత ఉంటుందని,పార్టీ బలోపేతానికి గణేష్ కుండె నాయకత్వం ఉపయోగపడుతుందన్నారు. గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్రస్థాయివరకు యువతను ప్రోత్సహించే నాయకత్వం ఆయనకు ఉందని, రాష్ట్ర రాజకీయాల్లో బీజేపీకి మరింత శక్తినిచ్చే విధంగా కృషి చేస్తారని తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ప్రభాకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# స్థానిక ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

★ ఎంపీడీవో బాలశంకర్ ★ ఎన్నికల ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ



మంచాల, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 29) : స్థానిక ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీవో బాలశంకర్ సూచించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికల ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రతి ఓటు కీలకంగా మారుతుందని చెప్పారు. స్థానిక ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఓటు వేసే విధానం గురించి సమగ్రంగా వివరించాలన్నారు. ఓటర్లకు ఇబ్బంది లేకుండా పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని సౌకర్యాలు ఉండాలని సూచించారు. ఎన్నికల వేళ ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా ప్రతిక్షణం అప్రమత్తంగా ఉంటూ పారదర్శకంగా వ్యవహరించాలన్నారు.ఎన్నికల ప్రక్రియలో ప్రిసైడింగ్ అధికారులు అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో రాందాస్, సూపరింటెంట్ అజీమ్ ప్రధానోపాధ్యాయులు భీమ్లా నాయక్, రామ్మోహన్, సూర్య, రాజిరెడ్డి కిషన్ చౌహాన్, ఉపాధ్యాయులు, సీఆర్‌పీలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వీర్లపల్లి ప్రత్యేక చొరవతో నర్సప్పగూడ సమగ్రాభివృద్ధికి కృషి

## నర్సప్పగూడ ఎస్సీ కాలనీలో హైమాస్ట్ లైట్‌ను ప్రారంభించిన మాజీ సర్పంచ్ కావలి కృష్ణ



నందిగామ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 29): ప్రజాసమస్యల పరిష్కారంపై సంపూర్ణ పట్టుకలిగిన నాయకులు షాద్‌నగర్ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వరంగసంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అని నర్సప్పగూడ మాజీ సర్పంచ్ కావలి కృష్ణ అన్నారు. ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో నర్సప్పగూడ సమగ్రాభివృద్ధికి కృషిచేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. నందిగామ మండలం నర్సప్పగూడ ఎస్సీ కాలనీలో ఎమ్మెల్యే వీర్లపల్లి సహకారంతో ఏర్పాటుచేసిన హైమాస్ట్ లైట్‌ను సోమవారం స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులతో కలసి ఎమ్మెల్యే సూచనల మేరకు మాజీ సర్పంచ్ కావలి కృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ కాలనీలో ప్రజల ఇబ్బందులను వివరించిన వెంటనే హైమాస్ట్ లైట్ ఏర్పాటుకు సహకరించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. రాబోవు రోజుల్లో గ్రామస్తుల అవసరాలమేరకు ప్రాధాన్యతా క్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి సహకారంతో సమస్యల పరిష్కారంతో పాటు అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ నీరటి రవి, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ముచ్చర్ల యాదయ్య, గ్రామ నాయకులు గుండాల నరేందర్, కట్నం బాలు, నీరటి చందన్, కావలి మల్లేష్, నీరటి అశోక్, పెంజర్ల మల్లేష్, జగ్గ శేఖర్, కట్నం సురేందర్, కొంగరి యాదయ్య, కొంగరి శేఖర్, కొంగరి రవి, జంగిలి శేఖర్ కొంగరి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్



గండిపేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 29)బండ్ల గూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. సోమవారం రాధానగర్ , పద్మశ్రీ హిల్స్ మరియు తిరుమల గార్డెన్స్ కాలనీ ల మహిళామణులతో కలిసి బతుకమ్మ సంబరాల్లో పాల్గొని ఆడి పాడారు.

# చండీ హోమంలో పాల్గొన్న భక్తులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 29): జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శ్రీరామ కాలనీ శ్రీరామ మందిరంలో రామ్ సేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన అమ్మవారి సమక్షంలో అమ్మవారి దీక్షలో ఉన్న భక్తులు సోమవారం ఉదయం చండీ హోమం నిర్వహించారు. అలాగే రాత్రి అన్నదాన కార్యక్రమం ఉంటుందని కమిటీ సభ్యులు తెలియజేశారు. అమ్మవారి సమక్షంలో పూజలు నిర్వహించిన సభ్యులు బుడిగపాటి శ్రీకాంత్, బాలకృష్ణ, వెంకీ, విశాల్, మహిళలు టీనా, స్వాతి తదితరులు ఉన్నారు.

# శక్తి స్వరూపిణి దుర్గాదేవి

## దుర్గామాత పూజలో పాల్గొన్న దేవ భాస్కర్ రెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 29): తొమ్మిది రోజులు, తొమ్మిది అవతారాలలో పూజలు అందుకుంటున్న దుర్గాదేవి శక్తి స్వరూపిణి అని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టిపిసిసి మెంబర్ దేవ భాస్కర్ రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం రామకృష్ణాపురం డివిజన్ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన కనకదుర్గ అమ్మవారిని సోమవారం దేవ భాస్కర్ రెడ్డి దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. భక్తులు ఆదిపరాశక్తి అమ్మవారికి తొమ్మిది అవతారాలలో, తొమ్మిది రోజులు ఎంతో భక్తితో పూజలు నిర్వహిస్తారని అన్నారు. ఆ దుర్గాదేవి అమ్మవారి కృపా కటాక్షాలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి, రామకృష్ణాపురం డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు పున్న గణేష్ నేత, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండి మధుసూదన్ రావు, బొడ్డుపల్లి మహేందర్, పగడాల ఎల్లయ్య, లింగస్వామి, సాయికుమార్, శ్యాంసుందర్, దుర్గాప్రసాద్, శ్రీనివాస్, అన్నపూర్ణ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రైతులుసహకార సంఘం స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలు సకాలంలో చెల్లించాలి

### మోమిన్ పేట్ సహకార సంఘం వైస్ చైర్మన్ రామచంద్రారెడ్డి



**మోమిన్ పేట్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 29):**
రైతులు సహకార సంఘంలో తీసుకున్న స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలు సకాలంలో చెల్లించి సహకార సంఘం అభివృద్ధికి సహకరించాలని మోమిన్ పేట సహకార సంఘం వైస్ చైర్మన్ రామచంద్ర రెడ్డి అన్నారు.సోమవారం మోమిన్ పేట ప్రాథమిక సహకార సంఘం సర్వసభ్య సమావేశంను సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులనుదేశించి ఆయన మాట్లాడుతూ.... గత ఆరు సంవత్సరాల కిందట ఎనిమిది కోట్ల రుణాలు ఇచ్చిన బ్యాంకును 31 కోట్ల రుణాలను రైతులకు స్వల్పకాలిక దీర్ఘకాలిక రుణాలను ఇవ్వడం జరిగిందన్నారు. మిగతా అన్ని బ్యాంకుల కంటే సహకార సంఘం బ్యాంకు రైతులకు అన్ని విధాలుగా సహకరిస్తూ రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి దోహదపడు తుందన్నారు. అంతేకాకుండా పంట రుణాలను వేరే బ్యాంకులో ఒక ఎకరాకు 56వేలు ఇస్తే సహకార సంఘం బ్యాంకులో లక్ష రూపాయలు రుణాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ప్రాథమిక సహకార సంఘం గతంలో కంటే అనేక విధాలుగా మార్పు చెందిందని రైతుల అభివృద్ధి తమ లక్ష్యంగా పాలక వర్గం సిబ్బంది పనిచేస్తుందన్నారు. అందులో భాగంగానే సహకార సంఘం ఆధ్వర్యంలో రైతుల కోసం ఆధార్ సెంటర్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. సహకార సంఘంలో పంటలు రుణాలు తీసుకున్న రైతులు ప్రతి ఆరు మాసాలకు ఒకసారి స్వల్పకాలిక రుణాలను రెన్యువల్ చేసుకొని రెగ్యులర్గా ఉండాలని అన్నారు.

వేరే బ్యాంకులో కేవలము పంట రుణాలు మాత్రమే ఇస్తారు, కానీ సహకార సంఘంలో, రైతులకు స్వల్ప కాలిక,దీర్ఘకాలిక రుణాలను కూడా పొందడం జరుగుతుంది అన్నారు. సంఘ అభివృద్ధికి సిబ్బంది సేవలను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీఈఓ శేఖర్, సహకార సంఘం డైరెక్టర్లు పాపిరెడ్డి, బుచ్చిరెడ్డి సామెల్ ,లకం గారి,జయమ్మ,సామెల్ లక్కం గారి జయమ్మ, అంజిరెడ్డి ,నరసింహారెడ్డి ,విజయ భాస్కర్ రెడ్డి, మాన్య నాయక్, రైతులు ,తదితరులు పాల్గొన్నారు.

# బంతి పూలకు భలే డిమాండ్...






**పెద్దేముల్,మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 29)॥**
బతుకమ్మ ... దుర్గామాత ... నవ రాత్రులు విజయ దశమి పండుగలు కలసి రావడంతో బంతి పూలకు భలే డిమాండ్ పెరిగింది. గత వారం రోజుల క్రితం రూ.30 నుండి రూ.40కిలో ధర పలకిన బంతి పూలు పండుగలు రావడంతో మంచి ధర పలుకుతుందని తట్టెపల్లి, పెద్దేముల్, మంబాపూర్, హన్మాపూర్, బుద్దారం, గాజీపూర్‌తో పాటు పలు గ్రామాల రైతులు అంటున్నారు.కొంత మంది రైతులు అరటి, కంది, టమాట పంటలల్లో సాగు చేయగా మరి కొన్ని గ్రామాల్లో రైతులు ఏకంగా బంతి తోటలు పెట్టి సాగుచేస్తున్నారు.ప్రస్తుతం మార్కెట్లో బంతి పూల్లు రూ.60 నుండి రూ.80 ధర పలుకుతుందని రైతులు కరుణాకర్ పాటు పలు గ్రామాల రైతులు అంటున్నారు.గత నెల రోజుల నుండి కురిసిన వర్షాలు బంతి పూల రైతులకు కష్టాలు తప్పడం లేదు. కనీసం ఉన్న పంటలను విక్రయాలు చేయవలసి వస్తుందని అంటున్నారు. గతంలో పూలు అనుకున్నంత దిగుబడి వచ్చేదని, వర్షాల వల్ల కాస్త నష్టం జరిగిందని రైతులు అంటున్నారు.ప్రస్తుతం ఈ ప్రాతంలో పూల మార్కెట్ లేక రైతులు తాండూరు కూర గాయ మార్కెట్లో విక్రయాలు చేయవలసి వస్తుందని అంటున్నారు. మరి కొంత మంది రైతులు నేరుగ గ్రామాలల్లో పెట్టుకోని విక్రయాలు చేస్తున్నారు.

# రాంపల్లిదాయరలో ప్రభుత్వ భూమి ఆక్రమణలు

- అక్రమ రోడ్డు, నిర్మాణాలపై ప్రజల ఆందోళన
- భూమి యాజమాన్యం స్పష్టత కోరుతూ వినతి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (సెప్టెంబర్, 29):**
జిల్లాలోని కీసర మండలం రాంపల్లిదాయర గ్రామంలో ప్రభుత్వ భూమిలో కొంతమంది అక్రమంగా రోడ్డు వేసి, నిర్మాణాలు చేపడుతున్నారని మండల స్థానిక ప్రజలు ఆరోపించారు.విషయంపై మండల స్థానిక ప్రజలు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.

**సర్వే నంబర్ 618లో కాలనీ:**
ప్రజలు తెలిపిన వివరాల ప్రకారం, సర్వే నంబర్ 618లో ప్రభుత్వ ఆధ్వర్యంలో జెఎన్ఎన్‌యూఆర్ఎం (జవహర్‌లాల్ నెహ్రూ నేషనల్ అర్బన్ రిన్యువల్ మిషన్) పథకంలో గృహాలు నిర్మించి కాలనీ ఏర్పాటు చేశారు. అయితే ఆ భూభాగంలో ఇంకా ప్రభుత్వానికి చెందిన భూమి మిగిలి ఉందని తెలిపారు. ఇటీవలి కాలంలో కొంతమంది వ్యక్తులు దానిని తమదిగా ప్రకటించుకుని రోడ్డు వేయడంతో పాటు ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నారని గ్రామస్థులు వాపోయారు.

**ఎవరి భూమి అన్న అనుమానం:**
"ఈ భూమి నిజంగా కాలనీకి సంబంధించినదా? లేక ప్రభుత్వ రెవెన్యూ భూమినా?" అన్న అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. ఏది అయినా – కాలనీ భూమి అయినా, ప్రభుత్వ భూమి అయినా – అక్రమ రోడ్డు, నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఉన్నతాధికారుల జోక్యం తప్పనిసరి:
ఇప్పటికే సంబందిత అధికారులకు ఫిర్యాదులు చేసినా చర్యలు జరగకపోవడంతో భూమి ఆక్రమణలు పెరుగుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. "ప్రభుత్వ హక్కుల భూమిని ఎవరూ ఆక్రమించరాదని ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకోవాలి" అని వారు విజ్ఞప్తి చేశారు.



పోచారం మున్సిపాలిటీ కొర్రెములలో సోమవారం సాయంత్రం గాంధీ చౌరస్తా వద్ద సద్దుల బతుకమ్మ సందర్భంగా మాజీ సర్పంచ్ ఓరుగంటి కవితా వెంకటేష్ గౌడ్ తిరొక్క పూలతో పేర్చిన బతుకమ్మతో సంబరాలు జరుపుకున్నారు. **ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 29)**

## ప్రమాదకరంగా రోడ్డు దాటిన డీసీఎం వాహనం...



**మేడ్చల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 29):**
ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని రేకుల భావి వద్ద జాతీయ రహదారిపై డివైడర్ వద్ద యూటర్న్ తీసుకోవాల్సిన చోటు పక్కన పెట్టి, డీసీఎం వాహనం రోడ్డుకు అడ్డంగా ప్రమాదకరంగా దాటడం ఆందోళన కలిగించింది.

జాతీయ రహదారి విస్తరణ పనులు జరుగుతున్న తరుణంలో ఇప్పటికే అనేక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నా, వాహనదారుల్లో మాత్రం మార్పు కనిపించడం లేదని తోటి వాహనదారులు వాపోతున్నారు. చిన్న తప్పిదం కారణంగా తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా పణంగా పెడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

"ఐదు నిమిషాల సమయం కోసం విలువైన ప్రాణాలను పణంగా పెట్టడం ఎంతవరకు సమంజసం?" అని ప్రశ్నించారు. రోడ్డుపై నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేస్తున్నవారిపై ట్రాఫిక్ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.

## అన్నోజిగూడ గాయత్రి ఆలయంలో సరస్వతిదేవి అలంకరణలో అమ్మవారి వైభవ దర్శనం



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 29) : పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ గాయత్రి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. సోమవారం 8వ రోజు సరస్వతిదేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవాలలో భాగంగా ప్రతిరోజూ నిర్వహించే నవచండీ యాగం వైభవంగా జరిగింది. యాగశాలలో వేద మంత్రోచ్చరణల మధ్య పూజారులు ప్రత్యేక హెూమాలు నిర్వహించగా, ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. అమ్మవారి సరస్వతిదేవి అలంకరణ భక్తులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఆల య ట్రస్ట్ సభ్యులు, మాజీ మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, నాబోతు సిద్దిరాములు గుప్తా, చెన్నమనేని వెంకట్రావు, మోహన్ రావు, పానుగంటి నర్సింహారావు, గాలి బిక్షపతి, వేణుగోపాల్ శర్మ, రాంమూర్తి, కార్తీక్ పంతులు, కౌశిక్ పంతులు, వినీల్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశం పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు



**దౌల్తాబాద్,మేజర్ న్యూస్(సెప్టెంబర్ 29):** మండల పరిధిలోనీ ఎల్‌జి తండా లో మాజీ సర్పంచ్ పాండు నాయక్ నూతన గృహప్రవేశంలో దౌల్తాబాద్ మండల బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం మాజీ జడ్పీటీసీ కోట్ల మహిపాల్,మాజీ జడ్పీటీసీ పకిరప్ప,బీఆర్ఎస్ అధికార ప్రతినిధి సంతోష్ కుమార్,మాజీ ఎంపిటిసి కేశవ్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరోత్తం రెడ్డి,భీములు,మాజీ సర్పంచ్ శిరీష రమేష్,మాజీ సర్పంచ్ అశోక్,రొయ్యల బాల్ రాజ్,మహిపాల్ ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సౌకర్యార్థం అభివృద్ధిని తుంగలో తొక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం...



**మణికొండ, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 29):** ప్రజా సౌకర్యార్థం ఏర్పాటుచేసిన అభివృది పనులను కాంగ్రెస్ ప్రభుత్వం తుంగలో తొక్కిందని బి ఆర్ ఎస్ యువ నాయకులు కార్తిక్‌రెడ్డి అన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన మెట్రోరైల్ రహేజా మైండ్ స్పేస్ నుండి హైదరాబాద్ ఏయిర్ పోర్ట్ వరకు పోడిగించిన సంగతి తెలిసిందే. ప్రజల అవసరాలకు ఆనాడు కెసిఆర్ చేపట్టిన ఈ అభివృద్ది పని శంకుస్థాపన గావించి ప్రారంబోత్సవం చేశారు. తదనంతరం ప్రభుత్వంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కెసిఆర్ చేసిన పనులను లెక్కచేయకుండా తనకు ఇష్టం వచ్చిన రితిగా ప్రజల అవసరాలను గమనించకుండా ప్లాన్‌ని నిలిపివేసి తనకు ఇష్టమెచ్చిన వ్యవహారించడం వలన ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని అన్నారు. ఈ సందర్భంగా సోమవారం బిఆర్ఎస్ యువ నాయకులు కార్తిక్ రెడ్డితో పాటు ప్రజలంతా ముక్త కఠంతో కెసిఆర్ ప్రారంభోత్సవం చేసిన శిలాఫలకం వద్ద అందరు కలిసి శాంతి యుతంగా శిలాఫలకానికి పాలభిషేకం నిర్వహిస్తుండగా అక్కడకు చేరుకున్న పోలీసులు దౌర్జన్యంగా పోలీసులను అరెస్టు చేసి నార్సింగి, గచ్చిబౌలి, కొండాపూర్, మాధాపూర్, రాయదుర్గం, మైలార్‌దేవ్ పల్లి తదితర ప్రాంతాలకు తరలించారు. ఈ సందర్భంగా కార్తిక్ రెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ తలపెట్టిన అభివృద్దిని ఓర్వలేక మార్పుపేరుతో ప్రజలకు మహాలక్ష్మీ స్కీమ్, కౌలు రైతులకు డబ్బులు, 200 యూనిట్ల కరె ంటు అని మోసం చేసి రాష్ట్రాన్ని అదొగతి పాలు చేశాడని ప్రజలు తొంద రలోనే బుద్ది చేప్తారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు అందె లక్ష్మణ్‌రావు, నాయకులు, కార్యకర్తలు, స్తానికులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ జమ్మి చెట్టు నాటాలి...

- తెలంగాణ వృక్షంగా జమ్మి చెట్టును బిఆర్ఎస్ ప్రభుత్వం గుర్తించింది
- రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభ ప్రద్ పటేల్



**వికారాబాద్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 29):**
తెలంగాణ ప్రజలు పూజించుకునే జమ్మి చెట్టును తెలంగాణ వృక్షంగా అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం గుర్తించిందనీ రాష్ట బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్ అన్నారు. ప్రకృతి వైపరిత్యాల వల్ల అంతరించిపోతున్న జమ్మి చెట్టును, దాని విశిష్టతను గుర్తించిన మాజీ రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోష్ కుమార్ ప్రతి ఊరిలో, ప్రతి గుడిలో జమ్మి చెట్టు ఉండేలా గ్రీన్ ఇండియా చాలెంజ్ కు శ్రీకారం చుట్టారని తెలిపారు.వికారాబాద్ జిల్లా మదులపల్లి గ్రామంలో సంగమేశ్వర దేవాలయం దగ్గర ఆలయ కమిటీ సభ్యులు సోమిరెడ్డి, రాములు, నాయకులు అశోక్, సుజీత్ తో కలిసి శుభ ప్రద్ పటేల్ జమ్మి చెట్టును నాటారు.ఆ జమ్మి కొరత ఉండొద్దనే ఉద్దేశంతోనే మాజీ సంతోష్ కుమార్ లక్ష్యం నెరవేర్చడం కోసం ఈ మహాయజ్ఞంలో తాను భాగస్వామి కావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర వృక్షం జమ్మిని ప్రతీ ఊరు, ప్రతీ గుడిలో నాటాలనీ గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ఉద్దేశమనీ, ప్రతి ఒక్కరు జమ్మి చెట్టును నాటాలని శుభప్రద్ పటేల్ పిలుపునిచ్చారు.

# రేషన్ డీలర్లకు ఆరు నెలలుగా కమిషన్ బకాయి

- దసరా, దీపావళి పూట కుటుంబాలు కష్టాల్లోనని ఆవేదన
- ప్రభుత్వ గిడ్డంగుల వద్ద వే బ్రిడ్జిలు ఏర్పాటు చేయాలని డిమాండ్



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్, 29):** తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న రేషన్ డీలర్ల సమస్యలపై మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా కలెక్టర్‌కు సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రం సమర్పించారు. ఏప్రిల్ 2025 నుండి ఇప్పటివరకు ఆరు నెలల కమిషన్ విడుదల కాలేదని, సెప్టెంబర్ మాసపు స్టేట్ కమిషన్ కూడా అందలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

**అప్పులు చేసి షాపులు నడుపుతున్న డీలర్లు:**

రాష్ట్ర వ్యాప్తంగా 17,200 మందికి పైగా రేషన్ డీలర్లు ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకంగా పనిచేస్తూ, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువస్తున్నారని తెలిపారు. అయితే కమిషన్ ఆలస్యమవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ అప్పులు చేసి షాపులు నడుపుతున్నామని వాపోయారు. "దసరా, దీపావళి పండుగల పూట కూడా మా కుటుంబాలు పస్తులు ఉండే పరిస్థితి ఏర్పడింది" అని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

**తూకం సమస్య – వే బ్రిడ్జిల డిమాండ్:**

ప్రభుత్వం ఏర్పాటు చేసిన గిడ్డంగుల వద్ద వే బ్రిడ్జిలు లేకపోవడంతో, తూకం చేయకుండా ఈ-పాస్ మిషన్ల ద్వారా బస్తాలను 50 కిలోలుగా లెక్క చేస్తున్నారని వారు తెలిపారు. గన్నీ సంచులకు చిరుగులు పడి 48–49 కేజీలు ఉన్నా కూడా 50 కేజీలుగా లెక్కపెడుతున్నారని, దీనివల్ల తనిఖీల సమయంలో స్టాక్‌లో తేడాలు వస్తున్నాయని, డీలర్లు కేసులకు గురవుతున్నారని వాపోయారు. ప్రతి ప్రభుత్వ గిడ్డంగులో వే బ్రిడ్జిలు ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**గౌరవ వేతనం అమలు చేయాలని విజ్ఞప్తి:**

గత అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో హామీ ఇచ్చినట్లుగా ప్రతి రేషన్ డీలర్‌కు నెలకు రూ.5,000 గౌరవ వేతనం, రూ.300 కమిషన్ ఇవ్వాలని వారు కోరారు.

**డీలర్ల మనవి:**

"మా సమస్యలను పరిష్కరించకపోతే రేషన్ షాపులు నడపడం కష్టమవుతుంది. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని కమిషన్ విడుదల చేయాలి, వే బ్రిడ్జిలు ఏర్పాటు చేయాలి, గౌరవ వేతనం అమలు చేయాలి" అని డీలర్లు విజ్ఞప్తి చేశారు.

# భక్తి శ్రద్ధలతో దేవి నవరాత్రి ఉత్సవాలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 29):జల్ పల్లి మున్సిపాలిటీ సబితా ఇంద్రారెడ్డి కాలనీలోదేవి శరన్నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. సబితా ఇంద్రారెడ్డి కాలనీ, శివాలయం దేవస్థాన కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రతిష్టించిన అమ్మవారి సన్నిధిలో ఆదివారం ఉదయం చండీ హోమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ హోమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శివాలయం దేవస్థాన కమిటీ సభ్యులు వి రాజేందర్ నేత, కే సంతోష్ రెడ్డి, వి ప్రభాకర్ చారి, శ్రీకాంత్ చారి, చంద్రకాంత్, సంజు, బాలకృష్ణ, సైదులు, కిషన్, మహిళ సభ్యులు సుజాత, యశోద, కల్పన, నాగరాణి, విజయలక్ష్మి, జ్యోతి, తదితరులు అమ్మవారి సేవకు సహకరించారు.

# ఘనంగా అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు...



**మణికొండ, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 29):**
దసరా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మణికొండ మున్సిపల్‌లోని శివాజి నగర్‌లోని ఏర్పాటుచేసిన అమ్మవారిని సోమవారం మూలా నక్షత్రం సందర్భంగా సరస్వతి దేవి అమ్మవారి రూపాన్ని మణికొండ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ బిజెపి పార్టీ అధ్యక్షులు బి. రవికాంత్‌రెడ్డి, మజీ కో అప్షన్ సభ్యులు జె.సిద్దప్ప, మాజీ వార్డు మెంబర్ డి. రాజేశ్, శివాజి నగర్ అమ్మవారి కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ

మహోత్సవంలో పాల్గొన్న కేఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ



దోమ, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 29): దోమ మండలపరిధిలో ని కొండాయపల్లి గ్రామంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ మహోత్సవంలో కేఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ దళిత సంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయకులు,వివిధ కుల సంఘాల నాయకులు,ఉపాధ్యాయ సంఘాల నాయకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు



కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 29 ): కొడంగల్ మండలంలోని హాస్నాబాద్‌లో దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతు న్నాయి. ఉత్సవాల్లో భాగంగా 8వ రోజు దుర్గ మాత అమ్మవారు సరస్వతి దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. భక్తులు దుర్గమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పకీరప్ప, శివరాజ్, అశోక్, సూర్యప్రకాశ్, సాయిరామ్, నందు, నవీన్, నర్సింహ్మా, వరుణ్, తిరుమలేశ్, ఆశప్ప, వెంకట్రాములు, శ్రీనివాస్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఒక్కొక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం

**● ఎస్ఐ వసంత్ జాదవ్ ● బొంపల్లి, రాకొండలో సీసీ కెమెరాలపై గ్రామస్తులకు అవగాహన**




సిసి కెమెరాలపై బొంపల్లి గ్రామంలో అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ వసంత్ జాదవ్

**దోమ, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 29)ః** ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని ఎస్సై వసంత్ జాదవ్ అన్నారు. సోమవారం దోమ మండల పరిధిలోని బొంపల్లి, రాకొండ గ్రామలలో సీసీ కెమెరాల ఏర్పాటుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శాంతి భద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడుతాయన్నారు.అంతే కాకుండా గ్రామాల్లో ఎటువంటి నేరాలు, దొంగతనాలు జరగకుండా, ఏదైనా నేరం జరిగితే దోషులను, నిందితులను గుర్తించేందుకు వీలుంటుందన్నారు. నేర పరిశోదనలో సిసి కెమెరాలు పోలీసులకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. నిత్యం రద్దీగా ఉండే ప్రాంతాల్లో, దుకాణాల్లో, కాలనీల్లో ఇండ్ల వద్ద ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఊళ్ళల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే




రాకొండ గ్రామంలో సిసి కెమెరాలపై అవగాహన కల్పిస్తున్నఎస్సై వసంత్ జాదవ్

పోలీసులకు సమాచారం ఇవ్వండి దసరా సెలవుల్లో చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వ కూడదని తెలియజేశారు.దసరా సెలవులు పురస్కరించుకొని గ్రామస్తులు చాలావరకు వేరే ఊరికి వెళుతుంటారని ఆ సమయంలో తమ ఇళ్లకు తాళాలు వేసి వెళ్లే వాళ్లు జాగ్రత్తలు తప్పనిసరిగాపాటించాలని సూచించారు. నగలు డబ్బులు ఇంట్లో పెట్టకుండా బ్యాంకుల్లో భద్రపరచుకోవాలని అన్నారు.గ్రామాల్లో అనుమానస్పద వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీస్ శాఖకు సమాచారం అందించాలని కోరారు. పండగ సందర్భంగా గొర్రెలు మేకలు, దొంగతనాలు ఎక్కువ జరిగే అవకాశాలు ఉన్నాయని పెంపకం దారులు తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. దసరా సెలవుల్లో మీ పిల్లలు చెరువులు, కుంటలు, వాగుల దగ్గరకు తల్లిదండ్రులు వెళ్లకుండా చూసుకోవాలని తెలియజేశారు కార్యక్రమంలో బొంపల్లి మాజీ ఎంపిటిసి రాములు, రాకొండ మాజీ సర్పంచ్ చాపల లక్ష్మయ్య, ఉప సర్పంచ్, కొత్త జంగయ్య, మచ్చేందర్ రెడ్డి, మజ్జిగ రాములు, గ్రామ కమిటీ అధ్యక్షులు, మజ్జిగ వెంకటయ్య, శ్రీనివాస్, కొత్త వెంకటయ్య,వడ్ల రాజు, గుగ్గిల నరసింహులు, బొంపల్లి గ్రామస్తులు శేఖర్, రాములు, షేర్ ఖాన్, షఫీ, రమేష్, ఇంతియాజ్, మధు, బాబు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

**: అదనపు కలెక్టర్ రాధిక గుప్తా**

**● మేడ్చల్ కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం : 58 ఫిర్యాదులు స్వీకరణ ● సంబంధిత శాఖలకు సూచనలు**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 29):**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 58 ఫిర్యాదులు స్వీకరించబడ్డాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలపై అర్జీలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి (డిఆర్ఓ) హరిప్రియ, జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డిలతో కలిసి అదనపు కలెక్టర్ రాధిక గుప్తా ప్రజల వినతులను స్వీకరించారు. ప్రజలు అందించిన ఫిర్యాదులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు పరిశీలించి, తగిన చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో ప్రజలు అందించే వినతులపై తక్షణ స్పందన చూపాలని, సంబంధిత శాఖలు వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు. దరఖాస్తులపై చేపట్టిన చర్యల వివరాలను ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్లోడ్ చేయాలని కూడా ఆదేశించారు. అలాగే, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు త్వరితగతిన క్లియర్ చేయాలని, ప్రజా సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# పెండింగ్ దరఖాస్తులను వెంటనే పూర్తి చేయండి

## : అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 29) :**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా తహసీల్దార్ల లాగిన్ ఐడీల్లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆదేశించారు. సోమవారం జిల్లా విసి హాల్‌లో డిఆర్ఓ హరిప్రియతో కలిసి రెవెన్యూ పెండింగ్ అంశాలపై అదనపు కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూభారతి, ఆర్ఓఆర్, టిజిపాస్ దరఖాస్తులపై తహసీల్దార్లు ప్రత్యేక దృష్టి సారించి, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వేగంగా క్లియర్ చేయాలని సూచించారు.అదనపు కలెక్టర్ మండలాల వారీగా సమీక్షిస్తూ, పెండింగ్‌కు గల కారణాలను తెలుసుకొని తగిన సూచనలు జారీ చేశారు. ప్రభుత్వ భూములను కాపాడే దిశగా చర్యలు తీసుకోవాలని, అక్రమ నిర్మాణాలను తొలగించాలని తహసీల్దార్లకు ఆదేశాలు జారీ చేశారు.

అలాగే కుల, నివాస ధృవీకరణ పత్రాల జారీలో జాప్యం లేకుండా చొరవ తీసుకుని వెంటనే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

ఈ సమావేశంలో లా ఆఫీసర్ చంద్రావతి, ఆర్డిఓలు వెంకట ఉపేందర్ రెడ్డి, శ్యాం ప్రకాష్, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.



# సరస్వతి దేవిగ తుల్జా భవాని మాత



**పెద్దేముల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 29)ః** పెద్దేముల్ మండల పరిదిలోని పెద్దేముల్‌తండాల్లో తుల్జా భవాన్ని దేవాలయంలో షరణు నవ రాత్రి ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా సోమవారం ఎనమిదవ రోజు తుల్జా భవాన్ని మాతకు పూజారి రాజు పంతులు, భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. నవ రాత్రులో భాగంగా తుల్జా భవాన్ని అమ్మవారిని సరస్వతి దేవిగ అవతార మెత్తించారు. ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించటం జరుగుతుందని పూజారి రాజు పంతులు తెలియచేశారు. 10 సంవత్సరాల నుండి నవ రాత్రుల ఉత్సవాల కార్యక్రమం తుల్జా భవాన్ని దేవాలయంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామస్థులు ,భక్తులు వచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గోనడంతో పాటు, నవ రాత్రులో భాగంగా ప్రత్యేక పూజలు చేయించుకోవచ్చని పూజారి పంతులు భక్తులకు తెలియచేశారు. 2016 సంవత్సరంలో తుల్జా భవాని మాత దేవాలయంను నిర్మాంచారు.అప్పటి నుండి నవ రాత్రి ఉత్సవాలతో పాటు శ్రావణ మాసం పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. భక్తులు ఎవరైన ఈ కార్యక్రమంలో పాల్గోని తీర్థ ప్రసాదాలు స్వీకరించ వచ్చని రాజు పంతులు తెలియచేశారు.

## బోనమ్మ గుడి దగ్గర అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించి కేఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ



**దోమ, మేజర్ న్యూస్(సెప్టెంబర్ 29)ః**

దోమ మండలపరిధిలోని మోత్కూర్ గ్రామంలో దేవి నవరాత్రులలో 8వ రోజు అయిన శ్రీ సరస్వతి దేవి అలంకారం సందర్భంగా బోనమ్మ గుడి దగ్గర అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించి,గ్రామంలోని చిన్నారుల చేత అక్షరాభ్యాసం చేయించి వారు ఉన్నత చదువులు చదివి వారి కుటుంబానికి, గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని,అమ్మ వారి దీవెనలు అందరిపై వుండాలని పూజ చేసిన దేవాదాయ కమిటీ చైర్మన్ రాజేశ్వరమ్మ. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి శ్రీకాంత్,భాస్కర్,లింగయ్య, వెంకటయ్య, చెన్నయ్య, నర్సింలు, యాదయ్య,మల్లేష్,యాదగిరి, బాలరాజ్,యాదగిరి, ఆంజనేయులు, ఇస్వయ్య మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా లింగాపూర్‌లో సద్దుల బతుకమ్మ...



**మేడ్చల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 29):**

ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని లింగాపూర్ గ్రామంలో సద్దుల బతుకమ్మ పండుగను గ్రామ ప్రజలు ఉత్సాహంగా జరుపుకున్నారు. మాజీ సర్పంచ్ బైరి సంజీవయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలో గ్రామంలోని స్త్రీలు, పిల్లలు, పెద్దలు ఐక్యమత్యంగా పాల్గొన్నారు.

హనుమాన్ దేవాలయం ప్రాంగణంలో మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలు పేర్చి, గౌరమ్మను ప్రతిష్టించి, ఆటాపాటలతో ఉత్సాహంగా సంబరాలు చేసుకున్నారు. బతుకమ్మ పండుగ స్త్రీల హుందాతనానికి అద్దం పట్టడమే కాకుండా వారి మనోభావాలు, కలలకు ప్రతిబింబంగా నిలుస్తుందని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచిన బతుకమ్మ నేడు ప్రపంచవ్యాప్తంగా ఖ్యాతిని పొందిందని వారు అభిప్రాయపడ్డారు. పొద్దున్నే మహిళలు పొలాల నుండి తెచ్చిన పూలను శిఖరంగా పేర్చి గౌరమ్మతో కలసి జరుపుకున్న ఈ సద్దుల బతుకమ్మ వేడుక గ్రామమంతా ఉత్సాహభరితంగా సాగింది.

# మాడ్గులకు కెఎల్ఐ నీరిచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే

▶▶ గత పాలకుల హాయంలో కెఎల్ఐ ఉప కాలువ నిర్మాణం పూర్తికాకా కాలువల నిండా కంపచెట్లే

▶▶ సి.ఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే కసిరెడ్డిల ప్రత్యేకచొరవతో డి-82 ఉపకాలువలోకి సాగునీరు

▶▶ దొడ్లపహాడ్‌లో సిఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం చేసిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు, విజయడైరీ చైర్మన్, కాంగ్రెస్ సీనియర్ నేతలు





మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 29): బీడుభూములు, మెట్టపంటలపైనే ఆధారపడ్డ మాడ్గుల మండల రైతులకు సాగునీరు అందించిన ఘనత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాల హాయంలో ప్రారంభించిన మహాత్మాగాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును స్వరాష్ట్ర ఆవిర్భావ అనంతరం అధికారం చేపట్టిన బిఆర్ఎస్ నిర్వీర్యంగావించడంతో నియోజకవర్గంలోని కొన్ని ప్రాంతాలకే కెఎల్ఐ సాగునీరు పరిమితమైందని, అంతేగాకుండ నియోజకవర్గ ఉత్తర భాగంలోని మండలాలకు సాగునీరు అందించడానికి వీలుగా చేపట్టిన డి-82 ఉప కాలువ నిర్మాణంలో సైతం గత పాలకులు వివక్ష చూపడంలో కాలువ నిర్మాణం పూర్తికాక కంపచెట్లు పెరిగి ఆ ప్రభుత్వ పనితీరును వెక్కిరించినట్లు ఆయన విమర్శించారు. మాడ్గుల మండలం అవురుపల్లి మీదుగా దొడ్లపహాడ్ వరకు కెఎల్ఐ డి-82 ఉప కాలువలో గతమూడు రోజులుగా సాగునీరు రావడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ సోమవారం దొడ్లపహాడ్ గారమసమీపంలో మాడ్గుల విజయడైరీ చైర్మన్ బొజ్జ సాయిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత సూధిని కొండల్‌రెడ్డి, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులతో కలిసి మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిల చిత్రపటాలకు క్షీరాభిషేకం గావించారు. ఈసదర్భంగా కాలువ నీటిలో పూలు జల్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యన మాట్లాడుతూ గత పాలకులు డి-82 ఉపకాలువ పొడవు తగ్గించడానికి కుట్రలు చేస్తే అప్పటి కల్వకుర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే డాక్టర్ చల్లా వంశీచంద్‌రెడ్డి అడ్డుకొని బిఆర్ఎస్ పాలకులను నిలదీయడం జరిగిందన్నారు. అంతేగాకుండ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ద్వారా మాడ్గుల మండలం నాగిల్ల వరకు సాగునీరు అందించాలని డిమాండ్ చేస్తూ అప్పట్లో వంశీచంద్‌రెడ్డి రైతుచైతన్యయాత్రలు నిర్వహించి రైతాంగానికి అవగాహన కల్పించినట్లు చెప్పారు. 2018లో రెండో దఫా బిఆర్ఎస్ అధికారం చేపట్టిన అనంతరం డి-82 ఉప కాలువ పూర్తి విషయం పట్టించుకునే వారు లేక కాలువల నిండా కంపచెట్లు మొలిచి రైతాంగాన్ని పడిగాపులకు గురిచేయడం జరిగిందన్నారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక చొరవ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో అసంపూర్తిగా ఉన్న డి-82 కాలువ పూర్తికి చర్యలు చపట్టడంతోనే నేడు మండలానికి సాగునీరు చేరిందని వివరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# గండిపేట ఒడ్డున మళ్లీ పురుడు పోసుకుంటున్న అక్రమ నిర్మాణాలు

▶▶ గలీజ్ అంత గండిపేట చెరువులోకి పట్టించుకోని హైడ్రా ▶▶ ఈ అక్రమ నిర్మాణాలను కాపాడేందుకే గండిపేట గేట్లు వెతుకుతున్నారని ఆరోపిస్తున్న స్థానికులు

▶▶ 2006వ సంవత్సరంలో 50 ఎకరాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా వెలిసిన వెస్పైడ్ పెంచారు ▶▶ మూడు ఎకరాల 20 గుంటల పార్కు స్మశాన స్థలాలను మింగేసిన సీఈఓ రామారావు డైరెక్టర్ వై వి గోపాల్ రావు చౌదరి ▶▶ దాని విలువ సుమారు 30 కోట్లు ▶▶ ఎలాంటి అనుమతులు లేకుండా మూడు వేల గజాలలో అక్రమ నిర్మాణం ▶▶ అటువైపు కన్నెత్తి చూడని నాడు పంచాయతీ నేడు మున్సిపల్ కమిషనర్ ▶▶ తీగలాగితే డొంక కదులుతుంది కలెక్టర్ గారు చూడండి





మొయినాబాద్ మేజర్ న్యూస్ సెప్టెంబర్ 29 మొయినాబాద్ మండలం హైదరాబాద్ దూరంలో ఉండడంతో పైగా ఈ ప్రాంతం కాలుష్యరహిత ప్రాంతాలు హైదరాబాదులో విలాసవంతంగా గడుపుతున్న బడా బాబుల కన్నాంత ఈ మండల వైపే ఉంటుందన్నంలో అతిశయోక్తి కాదు వివరాల్లోకి వెళితే మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని చిలుకూరు రెవెన్యూ లో సర్వేనెంబర్ 689 నుండి 717 వరకు సర్వే నెంబర్లలో ఎస్పై వెంచర్ వెలిసింది 2006 సంవత్సరంలో డాక్టర్ పి గోపాలరావు లింగమూర్తులు చైర్మన్ డైరెక్టర్ గా ఉండి సర్వే నంబర్ 696లో 3 ఎకరాల 20 గుంటల స్థలాన్ని వెంచర్లో ఆట స్థలాలు స్మశాన వాటిక పార్కు తదితర అవసరాల కొరకు కేటాయించడం జరిగింది . 2023 సంవత్సరం తర్వాత ఈ వెంచర్కు సీఈవో కే ఎస్ రామారావు వై వి గోపాల్ చౌదరి గా ఉన్నారు . మణిపాల్ వాసుదేవరావు గోపాలరావు నాగేందర్ బాబు కాశిరాజు డైరెక్టర్ గా ఉన్నారు . వీరికి ఎవరికి తెలువకుండా గోపాల్ చౌదరి పార్కు స్థలాలను స్మశాన వాటిక స్థలాలను అక్రమ కబ్జాలు చేసి అమ్మేశారని సుమారు ఆ స్థలం విలువ 30 కోట్ల పై మాటే ఉంటుందని డైరెక్టర్ గోపాల్ రావు ఆరోపించారు పార్కు స్మశాన వాటిక ఆటస్థలాలకు వదినా స్థలంలో సుమారు 3000 గజాల లో అక్రమ నిర్మాణాలు జరుపుతున్నాడని డాక్టర్ బి.గోపాల్ రావు ఆరోపించారు గండిపేట అక్రమ నిర్మాణాలను నిర్మించి అందులోని వ్యర్థాలను గండిపేట్ చెరువులోకి వదులుతున్నారని ఆ పార్కు స్థలాలు స్మశాన వాటిక స్థలాలలో మున్సిపల్ కమిషనర్ స్వాధీన పరచుకోవాలని ఈ అక్రమాలకు పాల్పడ్డ వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డైరెక్టర్ గోపాలరావు ఆరోపించారు.



## దుర్గమ్మ చల్లని చూపు ప్రజలందరిపై ఉండాలి: లాల్ విజయ్ గౌడ్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 29):దుర్గామాత చల్లని చూపు ప్రజలందరిపై ఉండాలని మామిడిపల్లి ఇందిరమ్మ ఇళ్ల కమిటీ చైర్మన్ లాల్ విజయ్ గౌడ్ అన్నారు. దుర్గామాత నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్, మామిడిపల్లి గ్రామంలో శివసేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన అమ్మవారికి లాల్ విజయ్ గౌడ్ కుటుంబ సభ్యులు సోమవారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్ గౌడ్ మాట్లాడుతూ. దుర్గామాత నవరాత్రి ఉత్సవాలను మామిడిపల్లి గ్రామంలో భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నామన్నారు. శివసేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అమ్మవారి నవరాత్రి ఉత్సవాలను 2014 నుండి గత పన్నెండు సంవత్సరాలుగా ఎంతో వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.గత మూడు సంవత్సరాలుగా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారి ముక్కుపుడకను లక్కీ డ్రా ద్వారా భక్తులకు అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లాల్ సతీష్ గౌడ్, బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కళ్లెం నరేష్ గౌడ్, శివసేన యూత్ అసోసియేషన్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్



గండిపేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 29)బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గంధం గూడ గ్రామం లోని అమ్మవారి మండపంలో ప్రత్యేక పూజలు చేయించిన నార్సింగి మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్ కుటుంబ సభ్యులు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరాత్రుల్లో భాగంగా గంధంగూడ అమ్మవారి మండపంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో మండప నిర్వహకులు పాల్గొన్నారు.

## ఖానాపూర్ గ్రామంలో బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి



గండిపేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 29) నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించిన స్థానికులు. మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి పాటలు పాడుతూ బతుకమ్మను ఆడారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్, మాజీ కౌన్సిలర్ అమరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వెలువడింది

జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( సెప్టెంబరు:29): రాష్ట్ర వ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వెలువడింది. అని స్థానిక ఎం పి డి ఓ ప్రవీణ్ కుమార్ తెలిపారు. అక్టోబరు 9. నుండి ఎలక్షన్ కోడ్ అమలులోకి వస్తుంది అని ఆయన అన్నారు. రాష్ట్రంలో 2. విడతలుగా ఎన్నికలు జరుగుతాయని ఆయన అన్నారు. మొదటి విడత అక్టోబర్ 23. న, రెండవ విడత 27. న ఎన్నికలు జరుగుతాయని ఆయన తెలిపారు. అదేవిధంగా సర్పంచుల ఎన్నికలు 3. దఫాలుగా జరుగుతాయని ఎం పి డి ఓ. ప్రవీణ్ కుమార్ తెలిపారు. మొదటి విడత అక్టోబరు 31 న రెండవ విడత నవంబరు 4 న, మూడో విడత నవంబరు 8 నమొత్తము మూడు విడతల వారీగా ఎన్నికలు జరుగుతాయని ఆయన తెలిపారు.

# ఆరోగ్య రక్షణ కోసం ప్రతి ఒక్కరు తగిన జాగ్రత్త లు తీసుకోవాలి...

## డాక్టర్ జయ ప్రసాద్ వెల్లడి



**తాండూరు, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 29):** తమ తమ ఆరోగ్యాల రక్షణ కోసం ఆహారపు అలవాట్లపై అవగాహన పెంచుకొని తగిన జాగ్రత్త లు తీసుకోవాలి అని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ )తాండూరు శాఖ అధ్యక్షులు డాక్టర్ జయ ప్రసాద్ పేర్కొన్నారు. ప్రపంచహృదయ దినోత్సవం సందర్భంగా తాండూరు లో సోమవారం నాడు రన్ పర్ హెల్తీ హార్ట్ ర్యాలీ నిర్వహించారు. తాండూరు టౌన్ లోని అంబేద్కర్ చౌరస్తా నుండి పాత కుంటలో గల సాయి తరుణ్ అస్పత్రి వరకు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ జయ ప్రసాద్ మాట్లాడు తూ.... ప్రతి ఒక్కరు మంచి అలవాట్లు అలవార్చు కొని ముందుకు సాగాలి అని అన్నారు. గుండె పోటు పై ఎలాంటి అపోహలు పెంచుకోవద్దు అని అన్నారు.ఆరోగ్య వంతమైన జీవన శైలితో ఆరోగ్యాన్ని భద్రంగా కాపాడు కోవచ్చునని డాక్టర్ అన్నారు. బీపీ షుగర్ తదితరఆరోగ్య సమస్య పై సొంత నిర్ణయాలు తీసుకోవద్దు అని అన్నారు. జీవన శైలిలో భాగంగా ప్రతి ఒక్కరు వాక్కింగ్, యెగ చేయాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో పతంజలి యెగ సమితి అధ్యక్షులు ప్రవీణ్, మాజీ కౌన్సిలర్ సోమా శేఖర్, బీజేపీ అధ్యక్షులు మల్లేశం, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే టీఆర్ఆర్ నివాసంలో వైభవంగా బతుకమ్మ సంబురాలు...

## బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే టీఆర్ఆర్ దంపతులు....



**బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే టీఆర్ఆర్ దంపతులు.**

పరిగి. మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 29). పరిగి పట్టణంలోని పరిగి ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్‌రెడ్డి నివాసంలో బతుకమ్మ సంబురాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఎమ్మెల్యే డాక్టర్ టి.రాం మోహన్ రెడ్డి సతీమణి టి. ఉమారామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. వివిధ రకాల పూలతో బతుకమ్మల పేర్చి మహిళలు ఆట,పాటలతో నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి దంపతులు గౌరమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ... బతుకమ్మ సంబరాలు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకాని,బతుకమ్మ పండుగ మహిళలకు ప్రత్యేకమైనదని,ఈ పండుగలో తెలంగాణ సాంప్రదాయం, ఆచారాలు, ఆత్మీయత ప్రతిబింబిస్తాయని తెలిపారు.



**బతుకమ్మకు పూజలు చేస్తున్న ఎమ్మెల్యే టీఆర్ఆర్.**

# ఇంటి వద్దనే అధునాతన వైద్య సేవలు అందించడమే లక్ష్యం

## • శ్రీ జీవ హెల్త్ కేర్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్

శామీర్ పేట, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 29): రోగులకు నాణ్యమైన నమ్మకమైన ఆరోగ్య సేవలు అందించడమే శ్రీ జీవ హెల్త్ కేర్ ల్యాబ్ సెంటర్ లక్ష్యం అని రసాయన ఇంజనీర్ రవీంద్రనాథ్ అన్నారు. ఆదివారం మేడ్చల్ జిల్లా తూము కుంట మున్సిపాలిటీలో శ్రీ జీవ హెల్త్ కేర్ ల్యాబ్ ను రవీంద్రనాథ్ ముఖ్య అతిథిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ల్యాబ్‌ను ప్రారంభించారు. అనంతరం శ్రీ జీవ అధికారిక వెబ్ సైట్‌ను ఆవిష్కరించారు. శ్రీ జీవ హెల్త్ కేర్ సెంటర్ డైరెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ..శ్రీ జీవ హెల్త్ కేర్ ల్యాబ్‌తో హెూమ్ డయాగ్నస్టిక్ సెంటర్ సేవలను ఇంటి వద్దనే ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తామన్నారు. మూత్ర పరీక్షలు, థైరాయిడ్, షుగర్, లిపిడ్ ప్రొఫైల్ వంటి ప్రాథమిక పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ల్యాబ్ టెక్నీషియన్లు నేరుగా ఇంటికి వచ్చి రక్త నమూనాలు సేకరిస్తానమ్మన్నారు. డిజిటల్ రిపోర్ట్‌లో వెంటనే శ్రీ జీవ వెబ్ సైట్ యాప్ ద్వారా అందుబాటులోకి వస్తాయన్నారు. ముఖ్యంగా వృద్ధులు ఉద్యోగస్తులు ఆసుపత్రికి రావడానికి ఇబ్బంది పడే రోగులకు మా డయాగ్నస్టిక్ సెంటర్ సౌకర్యవంతంగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్రీ జీవ హెల్త్ కేర్ సెంటర్ డైరెక్టర్ కళ్యాణి, చీఫ్ టెక్నికల్ ఆఫీసర్ షేక్ అబ్దుల్ హదీ, ల్యాబ్ టెక్నీషియన్లు భాస్కర్, నితీష్ దేవి, తదితరులు పాల్గొన్నారు.



# పరిగి మున్సిపల్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు

## పాల్గొన్న కమిషనర్ వెంకటయ్య...



**పరిగి. మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 29)** పురపాలక సంఘం పరిగి ఆధ్వర్యంలో సోమవారం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మెప్మా సిబ్బంది, ఆర్పీలు, మహిళా సంఘాలు, పారిశుద్ధ మహిళ కార్మికులు పాల్గొని బతుకమ్మను ఆడారు. బతుకమ్మ పాటలకు మహిళలతో పాటు మున్సిపల్ కమిషనరు కూడా డాన్స్ చేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ నరేష్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ దశరథం, జూనియర్ అసిస్టెంట్ సంపత్ కుమార్, నీరటి శ్రీనివాస్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ బాలకృష్ణ, జవాన్లు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిఆరెస్ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు...

**పరిగి. మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 29)** పరిగి మండల పరిధిలోని నారాయణ పూర్ గ్రామానికి చెందిన బిఆరెస్ సీనియర్ కార్యకర్త వడ్ల నరసింహులు మృతి చెందడంతో విషయం తెలుసుకున్న మాజీ డిప్యూటీ స్పీకర్ కొప్పుల హరీశ్వర్ రెడ్డి సతీమణి కొప్పుల గిరిజా దేవి సోమవారం స్థానిక సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, పిఏసిఎస్ శివన్నోళ్ళ భాస్కర్ లతో కలిసి ఆయన భౌతిక కాయానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.



**రమార్శిస్తున్న బిఆరెస్ నాయకులు**

# అత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేత..



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 29) నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటామని ఫీల్డ్ అసిస్టెంట్ కురుంపల్లి నర్సింలు గౌడ్ అన్నారు. కుల్కచర్ల మండల పరిధిలోని ఇప్పాయిపల్లి గ్రామం లో తుంట ఎల్లయ్య సోమవారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింలు బాధిత కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియల నిమిత్తం రూ.3వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న ప్రతి ఒక్క కుటుంబాన్ని ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాల్ రెడ్డి, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు వడ్డే చిన్న వెంకటయ్య, స్థానిక నాయకులు వై. రాములు, ఆంజనేయులు, చిన్న చంద్రయ్య, నారాయణ, చంద్రయ్య, బోరింగ్ నర్సింహులు, వెంకటయ్య, ఆశన్న, మాసయ్య, రాములు, మల్లేష్, నరసింహులు, మొగులయ్య, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికతతోనే మానసిన ప్రశాంతత



**పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు, పూజలు నిర్వహిస్తున్న జర్నలిస్టు రమేష్ కుటుంబ సభ్యులు.**

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 29)** ఆధ్యాత్మికతతోనే మానసిన ప్రశాంతతకు మార్గమని ఆధ్యాత్మిక మహిళా సంఘం సభ్యురాలు శ్రీదేవి అన్నారు. సోమవారం మండల పరిధిలోని పిరంపల్లి గ్రామంలో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారికి జర్నలిస్టు రమేష్ కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ... ఆధ్యాత్మికత, క్రమశిక్షణ నీజయితీగా జీవించడానికి అలవాటు ను నేర్పింస్తుందన్నారు. ప్రతి వ్యక్తి భక్తివాభాన్ని అలవర్చుకోవాలన్నారు. ఈ కార్య క్రమంలో మహిళలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల ఆరోగ్యానికి భరోసా 'సీఎం రిలీఫ్ ఫండ్'

## మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్



**సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్**

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 29):** నిరుపేదల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా భరోసా కల్పిస్తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు అన్నారు. కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్ పూర్ గ్రామానికి చెందిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో ప్రాణపాయ స్థితిలో ఉన్న నిరుపేదల ప్రాణాలను కాపాడేందు తెలంగాణ సర్కార్ ఎంతగానో కృషి చేస్తుందన్నారు. స్థోమతలేక వివిధ అనారోగ్యాలతో బాధపడుతూ వైద్య సేవలకు నోచుకోని నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా కార్పొరేట్ వైద్యం అందుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గుండా బాలకృష్ణ, అంబు, తదితరులు పాల్గొన్నారు.

# భక్తిభావాలు, ఆధ్యాత్మికత పెంపుకు సంపూర్ణ సహకారం

▶▶ కాత్రగానితాండలో భక్తిశ్రద్ధలతో తుల్జాభవానిమాత విగ్రహప్రతిష్టాపణోత్సవాలు ▶▶ ముఖ్య అతిథిగా హాజరైన ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సీఓఓ, కాంగ్రెస్ రాష్ట్ర నేత సుంకిరెడ్డి ▶▶ రూ.5లక్షల విరాళంతో ఆలయాభివృద్ధికి సహకారం అందించిన సుంకిరెడ్డికి మాజీ సర్పంచ్, తాండవాసుల జేజేలు





మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 29): సమాజంలో మంచిని పెంచే భక్తిభావాలు, ఆధ్యాత్మికత పెంపుకు తనవంతు సంపూర్ణ సహకారం అందిస్తానని ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘువేందర్‌రెడ్డి అన్నారు. ఐక్యతా ఫౌండేషన్ ద్వారా కల్వకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ సేవా కార్యక్రమాలతో పాటు మారుమూల గ్రామాలు, తాండాలలో ఆలయాల అభివృద్ధికి తోడ్పాటునందిస్తున్నట్లు వివరించారు. మాడ్గుల మండలం కాత్రగానితాండలో తుల్జాభవానిమాత విగ్రహ ప్రతిష్టాపణోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకాగా మాజీ సర్పంచ్ హంసీభాయి రాంలాల్‌నాయక్, తాండవాసులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమ్మవారికి స్థానికులతో కలిసి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి మాట్లాడుతూ దేవాలయాలు మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలని, ఆధ్యాత్మిక వారసత్వాన్ని రక్షించుకొని భవిష్యత్ తరాలకు అందించడం ప్రతిఒక్కరి బాధ్యత అన్నారు. దేవాలయాల అభివృద్ధికి ఎప్పుడు తన తోడ్పాటు ఉంటుందని, స్థానికుల కోరికమేరకు తుల్జా భవానీ మాత దేవాలయ అభివృద్ధికి తన వంతు సహకారంగా మొదటగా ఆలయానికి కలరింగ్ పనులకుగాను 4లక్షల రూపాయల నిధులు ఇవ్వడం జరిగిందని అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా లక్ష రూపాయలను చెక్ రూపంలో ఆలయ కమిటీ సభ్యులకు అందజేశామని తెలిపారు. తుల్జాభవాని అనుగ్రహంతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, తాండవాసులు మాట్లాడుతూ కాత్రగానితాండలో తుల్జా భవానీ మాత ఆలయాభివృద్ధికి అడిగిన వెంటనే స్పందించి 5లక్షల రూపాయల నిధులతో తోడ్పాటునిచ్చిన సుంకిరెడ్డి రాఘువేందర్‌రెడ్డికి ఎల్లపుడు రుణపడి ఉంటామని తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో ఆయన మరిన్ని ఉన్నతస్థానాలను అధిరోహించాలని కోరుకుంటున్నామని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాత్రావత్ హంసి రాంలాల్‌నాయక్, ఆలయ కమిటీ సభ్యులు కాత్రావత్ అమర్‌సింగ్, రవీంద్ర, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పవన్, తాండవాసులు, నాయకులు నర్సింహ్మా, దేవు, రాములు, రాజ్ కుమార్, హరి, రాజు, మంగు, మోహన్ తాండవాసులు, ఐక్యతా ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## కొలువుల కల్పవల్లి నంది వనపర్తి చదువులతల్లి జ్ఞానసరస్వతి



యాచారం, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 29): యాచారం మండల కేంద్రం లోని నందివనపర్తి గ్రామం లో వెలిసిన జ్ఞానసరస్వతి మాత కొలువుల కల్పవల్లిగా విలసిల్లుతున్నది. యాచారం వాస్తవ్యులు వూరె రజిత శ్రీనివాస్ గుప్త దంపతుల కుమారుడు సాయి తనీష్ స్టేట్ అఫ్ లౌసియానా (యునైటెడ్ స్టేట్స్ అఫ్ అమెరికా) లో సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా ఉద్యోగం పొందారు. ఈ సందర్బంగా ఉద్యోగం రాగానే సాయి తనీష్, కుటుంబ సభ్యులతో కలిసి తన మొదటి నెల వేతనాన్ని ఆలయ అభివృద్ధి కోసం సేవాసమితి సభ్యులకు సోమవారం అందించారు. తనీష్ మాట్లాడుతూ...ఎం.ఎస్, యూ ఎస్ఏలో పూర్తయ్యాక ఉద్యోగం రావాలని చదువుల తల్లి ని కోరుకున్న వెంటనే అమ్మవారు అనుగ్రహంతో ఉద్యోగం పొందానని, నా మొదటి వేతనాన్ని దేవాలయ అభివృద్ధికి అందించాలని సంకల్పించి కున్నానని, తన తల్లిదండ్రులతో కలిసి అమ్మవారి మొక్కు తీర్చుకుంటూ మొదటి నెల వేతనం 2,91,699/- ఆలయ అభివృద్ధి కమిటీ కి అందించారు. అనంతరం సాయి తనీష్ కు ఆలయ సంస్థాన్ తరపున శుభాభినందనలు తెలిపారు. జీవితంలో ఇంకా ఉన్నతస్థాయికి ఎదిగి కీర్తిప్రతిష్టలు దక్కాలని జ్ఞానసరస్వతి సంస్థాన్ కోరుకుంటూ ఆశీర్వాదించారు.

## శంకర్పల్లిలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



శంకరపల్లి మేజర్ న్యూస్ (అక్టోబర్ 30) బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు చిహ్నా మని శంకర్పల్లి మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గోవిందమ్మ గోపాల్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ అన్నారు. మున్సిపల్ పరిధిలోని శంకర్పల్లి, బూల్కాపూర్ లలో మహిళలతో కలిసి బతుకమ్మ సంబరాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు అతి పెద్దది అని అన్నారు. మహిళలు తమ ఇంట్లో తీరొక్క పువ్వులతో బతుకమ్మలను పేర్చి, ఇంటి ఆవరణలో ఘనంగా పూజలు నిర్వహించి , మహిళలందరూ సామూహికంగా బతుకమ్మ పాటలు పాడుతూ సంబరాలు జరుపుకుంటారని అన్నారు. తర్వాత మహిళలు పెద్ద ఎత్తున తాము చేసిన బతుకమ్మలతో ప్రధాన కూడలికి వచ్చి మహిళలందరూ కలిసి బతుకమ్మ సంబరాలు జరుపుకుంటారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమ సమయంలో కూడా మహిళలు బతుకమ్మలతో ఉద్యమం చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లక్ష్మమ్మ రాంరెడ్డి, శ్వేత పాండురంగారెడ్డి మరియు శంకర్పల్లి మున్సిపల్ మహిళలందరూ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అల్మాస్ గూడలో ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



బాలాపూర్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 29):మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్ గూడ గ్రామంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా కమిటీ ఆహ్వానం మేరకు దుర్గామాత పూజల్లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, అలాగే ఏఐసీసీ విచార్ విభాగ్ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు.అదేవిధంగా నాయకులు రామిడి కృష్ణ రెడ్డి, బోయపల్లి వెంకట్ రెడ్డి, దిండు శ్రీనివాస్ గౌడ్, మల్కారి శ్రీధర్ రెడ్డి, నిరుడు శ్రీరాములు, సంరెడ్డి సుధాకర్ రెడ్డితో పాటు కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, స్థానికులు పాల్గొని ఉత్సవానికి ప్రత్యేక శోభ తీసుకువచ్చారు.
భక్తులంతా ఘనంగా నవరాత్రి వేడుకల్లో భాగస్వాములై, అమ్మవారిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు.

## బడంగ్‌పేట్ మున్సిపల్ కార్యాలయంలో విడుల నియామకాలు

### "నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అధికారులకి శుభాకాంక్షలు"





బాలాపూర్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 29):బడంగ్‌పేట్ నగరపాలక సంస్థ కార్యాలయంలో కొత్త విడుల నియామకాలు చేపట్టారు. ఈ సందర్భంగా కే. అనుషా సీనియర్ అసిస్టెంట్‌గా, కల్యాణ్ గౌడ్ జూనియర్ అసిస్టెంట్ గ్రూప్%-%1 సర్వీసెస్ ద్వారా నియమితులయ్యారు. ప్రస్తుతం సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న కే. అనుషా రెడ్డి, డిప్యూటీ కలెక్టర్‌గా సూర్యపేట్ జిల్లాకు బదిలీ, కల్యాణ్ గౌడ్ కమర్షియల్ టాక్స్ ఆఫీసర్‌గా హైదరాబాద్ ఎంపిక కావడంతో, బడంగ్‌పేట్ మున్సిపల్ సంస్థ కార్యాలయంలో విడులా నియామకాలు నిర్వహించారు. అదేవిధంగా కార్పొరేషన్ మాజీ ప్రజా ప్రతినిధులు శాలువాతో ఘనంగా సత్కరించి ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అధికారులకు బడంగ్ పేట్ సహచరులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలుపుతూ భవిష్యత్తు సేవలలో మరింత శ్రద్ధ వహించాలని ఆకాంక్షించారు.

## యూరియా కోసం ప్రశ్నిస్తే థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తారా ....?

### - దాడిచేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి - ఏ ఐ ఎస్. ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( సెప్టెంబరు:29): నల్గొండ జిల్లా దామరచర్ల మండలంలోని కోతాపేట తండా వాసి రైతు దానవత్ సాయి సిద్దు పై జరి పిన పోలీసులు థర్డ్ డిగ్రీ దాడిని రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ తీవ్రంగా కండించారు. పొలానికి వరి సాగు కోసం యూరియా కోసం లైన్లలో ఉండి యూరియా కోసం ప్రశ్నిస్తే రైతు పై దాడి చేయడం సిగ్గుచేటని ఆకాష్ నాయక్ అన్నారు. ప్రజాపాలన అంటే ఈ దేనా అని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. మన దేశములో ప్రతి పౌరుడికి హక్కుల కోసం కానీ ప్రశ్నించే స్వేచ్ఛ ఉంది అని ఆ హక్కును అణచివేసే ప్రయత్నాలను సాయించ బోమని ఆయన హెచ్చరించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి దాడిచేసిన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలి అని ఆకాష్ నాయక్ డిమాండ్ చేశారు.

## సొంత గూటికి బిజేపిలో చేరిన మురళి ( మూర్షద్)



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( సెప్టెంబరు:29): మండల పరిధిలోని ఎది ర గ్రామానికి చెందిన మురళి ( మూర్షద్) ను చౌదరి గూడెం మండల బి జే పి పార్టీ అధ్యక్షుడు రాజు అధ్యక్షతన లో బి జే పి పార్టీ లో చేర్పించడం జరిగిందని రాజు తెలిపారు. రాజు మాట్లాడుతూ సోమవారం నాడు ఉదయం షాద్ నగర్ లో నీ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి లు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు అని రాజు తెలిపారు. అనంతరం మూర్శద్ మాట్లాడుతూ నేను గతంలో బి జే పి పార్టీ క్రియాశీల పాత్ర పోసించనని కొన్ని అనివార్య కారణాల వల్ల నేను బి జే పి పార్టీ నీ వీడి బి ఆర్ ఎస్ పార్టీ లో కలిశానని , ఆ పార్టీ లో కూడా సరైన అవకాశాలు రావట్లేదు అని నేనే నా సొంత పార్టీ లోకి వెళ్లాలని నిర్ణయంతో మళ్లీ నేను సొంత గూటి లో చేరినట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బి జే పి పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మనోహర్ రెడ్డి, కోత్తుర్ మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, అనిల్ కుమార్ గౌడ్, పసుపుల ప్రశాంత్, చెన్నగళ్ళ కృష్ణయ్య, రంగన్న గౌడ్, బీమ్ రాజు, కొత్త రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా ప్రిసైం డింగ్ అధికారులకు శిక్షణ



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( సెప్టెంబరు:29): సోమవారం నాడు ఉదయం స్థానిక ఎం పి డి ఓ. కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికల ఎలా నిర్వ హించాలని ప్రిసై ఇండ్డింగ్ అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించా మని ఎం పి డి ఓ. ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఎం పి డి ఓ. మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో మేము సూచించిన మేరకు అన్ని నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలని, సొంత నిర్ణయాలు తీసుకోరాదని, ఎలాంటి పొరబట్లకు తావుఇవ్వరాధని ఎం పి డి ఓ. ప్రవీణ్ కుమార్ తెలిపారు. అలాగే ప్రిసైండ్ ఇంగ్ అధికారులు కరదిపికను పాలో కావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమములో డిప్యూటీ ఎగ్జిక్యటివ్ ఇంజ నిర్ సి. ఏ చ్. శ్రీనివాస్, ఎం. ఈ. ఓ. కిరణ్ కుమార్ రెడ్డి, ఎం పి ఓ. హన్మంతు రెడ్డి, మాస్టర్ ట్రైనర్ మహేశ్, ఉపాధ్యాయు లు తదితరులు పాల్గొన్నారు.